ప్రజాశక్తి
మంగళవారం 7 అక్టోబర్ 2025 8 పేజీలు
గుంటూరు పల్నాడు

ముంచెత్తిన వాన

- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భారీగా వర్షాలు
- ముంపు బారిన పంటలు - రైతులకు ఇబ్బందులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బంగాళాఖాతంలో వాయుగుండం తీరం దాటిన తరువాత గుంటూరు, పల్నాడు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రెండు జిల్లాల పరిధిలో సోమవారం భారీగా వర్షం కురిసింది. ఆదివారం ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురవగా సోమవారం పలుచోట్ల అతి భారీ వర్షం నమోదైంది. రెండు రోజుల పాటు సాయంత్రం వేళ భారీగా వర్షం కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. సోమవారం సాయంత్రం రాత్రి పొద్దుపోయే వరకు గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో కుండపోతగా వర్షం కురిసింది. గుంటూరు, తెనాలి, పొన్నూరు, మంగళగిరి, తాడికొండ, అమరావతి, పెదకూరపాడు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నరసరావుపేట, చిలకలూరిపేటతో పాటు పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. వర్షాల వల్ల రహదారులు దెబ్బతింటున్నాయి. గుంటూరులో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. డొంకరోడ్డు, కంకరగుంట అండర్ పాస్ వద్ద వర్షం నీరు చేరి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గుంటూరులోని చుట్టుగుంట, ఎటి అగ్రహారం, కె.వి.పి కాలనీ, నల్లచెరువు, శ్రీనివాసరావుతోట, అరండల్‌పేట, బ్రాడీపేట, పాత గుంటూరు, ఆనంద్‌పేట, అమరావతి రోడ్డు, శారదాకాలనీ, రెడిపాలెం తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసి దుకాణాలు, నివాసాల్లోకి నీరు చేరింది. రాత్రి వేళ భారీ వర్షం కురవడం, వాహనాల మళ్లింపులతో వాహనదారులు పలు సమస్యలు ఎదుర్కొన్నారు. వర్షంతో చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గుంటూరులోని పలు కాలనీల్లోకి వర్షం నీరు చేరింది. స్థానికులు రాకపోకలకు ఆటంకాలు ఏర్పడ్డాయి.

వర్షాలతో పొలాల్లోకి నీరు చేరి పైర్లకు ముంపు సమస్య ▶ 2లో

ఆదివారం ఉదయం నుంచి సోమవారం వరకు జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి.(మిల్లీమీటర్లలో)

మండలం	వర్షపాతం
మాచర్ల	65.2
దుర్గి	56.4
గుంటూరు పశ్చిమ	49.6
తెనాలి	47.2
చిలకలూరిపేట	45.6
మంగళగిరి	42.4
గుంటూరు తూర్పు	42.2
వెల్దుర్తి	37.2
నూజెండ్ల	34.6
దాచేపల్లి	28.4
వినుకొండ	26.8
రొంపిచర్ల	25.6
రెంటచింతల	24.8
శావల్యాపురం	22.4
యడ్లపాడు	22.2
కారంపూడి	16.2
పెదనందిపాడు	15.2
పొన్నూరు	15.0

ప్రారంభ సభలో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

పోరాటాలతోనే చేనేతను రక్షించుకోవాలి

ఏపీ చేనేత కార్మిక సంఘం మహాసభలో నాయకుల పిలుపు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

చేనేత రంగాన్ని నిర్వీర్యం చేయటానికి పాలకులు కంకణం కట్టుకున్న నేపథ్యంలో పోరాటాల ద్వారా చేనేతను రక్షించుకుందామని ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. రెండ్రోజులపాటు నిర్వహించే సంఘం 11వ రాష్ట్ర మహాసభ పట్టణంలోని పోలా రామాంజనేయులు నగర్, జెఎన్ శేషయ్య ప్రాంగణం (పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం)లో సోమవారం ప్రారంభమైంది. ప్రారంభ సభకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.శివదుర్గారావు అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగేశ్వరరావు, కాంగ్రెస్ చేనేత రాష్ట్ర అధ్యక్షులు రామనాథం పూర్ణచంద్రరావు, చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.భాస్కరయ్య మాట్లాడారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మంది కార్మికులు ఆధారపడి పనిచేస్తున్న రంగం చేనేత రంగాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని, అందరం చేనేత దుస్తులు వాడాలంటూ మాటలకే పరిమితం అవుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో చేనేత కార్మికుల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని, ఆకలి చావులు పెరుగుతున్నా చేనేత రంగాన్ని పరిరక్షించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టడం లేదని అన్నారు. ప్రతి చేనేత కార్మికునికి నేతల నేస్తం అమలు చేయాలని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత నూలుపై, రంగులు, రసాయనాలపై తయారైన బట్టపై మొత్తం 43 శాతం జీఎస్టీని వేశారని, దీంతో చేనేతరంగం మరింత సంక్షోభంలోకి కూరుకుపోయిందని విమర్శించారు. మరోవైపు పవర్‌లూమ్ యజమానులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తూ పెట్టుబడిదారులకు పెద్దపీట వేస్తున్నారని మండిపడ్డారు. చేనేత రంగం పరిరక్షణకు ప్రభుత్వాలు తీసుకునేలా ఒత్తిడి తేవాలని, అందుకు అనుగుణంగా ఉద్యమ కార్యాచరణ రూపొందించి, ▶ 2లో

సిజెఐపై దాడి యత్నం దేశానికే అవమానం : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయిపై కోర్టులోనే అందరూ చూస్తుండగా మతోన్మాద అడ్వకేట్ దాడి చేయడం హేయమని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి ఒక ప్రకటనలో ఖండించారు. మోడీ పాలనలో మతోన్మాదులు అన్ని వ్యవస్థలను ఇప్పటివరకు ధ్వంసం చేస్తూ వచ్చారని, ఇప్పుడు బహిరంగంగా సనాతన ధర్మం పరిరక్షణ పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపైనే చెప్పు విసరటానికి యత్నించడం రాజ్యాంగానికి, దేశ ప్రజలకు జరిగిన అవమానంగా భావించాలని పేర్కొన్నారు. ఈ ఘటనపై ప్రధాని జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కులాల పేరుతో మతాల పేరుతో కొంతమంది లౌకిక వాదులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయటాన్ని ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయవాదులు, లౌకిక శక్తులందరూ ఖండించాలని కోరారు.

ఎపి న్యాయాధికారుల సంఘం ఖండన

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై కోర్టులో ▶ 2లో

గుంటూరు, నరసరావుపేటలో అవార్డులను ప్రదానం చేస్తున్న కలెక్టర్లు తమీమ్ అన్సారియా, కృతిక శుక్లా తదితరులు

స్వచ్ఛ కృషికి అవార్డులు

ఎంపిక చేసిన వ్యక్తులు, సంస్థలకు గుంటూరు, నరసరావుపేటలో ప్రదానం చేసిన కలెక్టర్లు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సోమవారం స్వచ్ఛ అవార్డుల ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ గుంటూరు జిల్లాకు 5 రాష్ట్ర స్థాయి అవార్డులు, 48 జిల్లా స్థాయి అవార్డులు వచ్చాయన్నారు. స్వచ్ఛ నగర, మండలాలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ పాఠశాలలు, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతుబజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమలు వివిధ విభాగాల్లో అవార్డులకు ఎంపిక చేసినట్లు వివరించారు. స్వచ్ఛఆంధ్ర ప్రోత్సాహక అవార్డులు-2025కు, స్వర్ణఆంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాల కింద స్వచ్ఛతా కార్యకలాపాలపై చేసిన ప్రశంసనీయ కృషిని గుర్తించడానికి ప్రభుత్వం అవార్డులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, బహిరంగ ప్రదేశాలలో శుభ్రత, సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధం, సుస్థిర పద్ధతుల్లో కొత్త ప్రమాణాలను నిర్ణయించడం తదితర అంశాలలో అవార్డు గ్రహీతలు పనిచేశారని తెలిపారు. వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభను గుర్తించడానికి, అన్ని రంగాల్లోని వారి భాగస్వామ్యం పెంచటానికి స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో ఒక ఉద్యమం లాగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా 36 లక్షల మరుగుదొడ్లు నిర్మించిన ఘనత సిఎం చంద్రబాబుదన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించిన ఘనత కూడా ఆయనదేనన్నారు. ఈ కార్యక్రమానికి రూ.1.41 లక్షల కోట్లను ప్రధాన మంత్రి వ్యయం చేశారని వివరించారు. కార్మికుల సేవలను డిప్యూటీ మేయర్ షేక్.సజీలా కొనియాడారు. అనంతరం ▶ 2లో

అంతర్ జిల్లా దొంగ అరెస్టు

50 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వివిధ జిల్లాల్లో ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో ఒక యువకుడ్ని అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.25 లక్షల విలువైన 50 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. గుంటూరులోని పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కొద్ది రోజులుగా కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వేస్టేషన్, గుంటగ్రౌండ్, ఇతర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని, దీంతో నిఘా పెట్టగా గురజాలకు చెందిన బొప్పూరి మల్లికార్జునరావు దొరికాడని తెలిపారు. అతని కదలికలను పసిగట్టి మాయ బజార్లోనీ గౌరీ శంకర్

స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

జోరు వానలో సచివాలయాల ఉద్యోగుల ర్యాలీ

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్లలో సోమవారం రాత్రి గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. భారీ వర్షం కురుస్తున్నా ర్యాలీ కొనసాగించారు. వర్షంలో తడుస్తూనే తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. తమ డిమాండ్ల సాధనకు దశలవారీగా గత కొన్నిరోజులుగా నిరసన తెలియచేస్తున్న ఉద్యోగులు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. ప్రభుత్వం నుంచి తమకు అందాల్సిన సదుపాయాలు అందడం లేదని వారు నిరసన తెలిపారు. రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలని, వాలంటీర్లు చేసే సేవలను తమకు అప్పగించడం తగదని వారు పేర్కొన్నారు.

ఐఎంఎ నగర అధ్యక్షులుగా సేవ కుమార్ ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) గుంటూరు శాఖ అధ్యక్షులుగా డాక్టర్ టి .సేవ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎం .శివప్రసాద్ , కార్యదర్శిగా డాక్టర్ బి .సాయి కృష్ణ, సంయుక్త కార్యదర్శిగా చిలకా శ్రీనివాసరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మరో 25మంది ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ టి .సేవకుమార్ 2004లో ఐఎంఏ గుంటూరు శాఖలో సభ్యత్వం పొంది , శాఖలో అంచలంచలుగా వివిధ పదవులు పొంది ప్రస్తుతం నగర అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈమేరకు సోమవారం ఐఎంఏ నాయకులు ఒక ప్రకటన విడుదల చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముగ్గురు వ్యక్తులు బైక్ పై వెళుతుండగా వెనుక నుంచి లారీ ఢీకొనడంతో ఘటనా స్థలంలో ఒకరు మృతి చెందగా, ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్యార్మి పండుగ సందర్భంగా తెనాలి వచ్చిన నయాబ్ రసూల్, మరో ఇరువురు తిరిగి అప్పికట్ల వెళుతుండగా వైకుంఠపురం-జగ్గడిగుంటపాలెం మధ్య వెనుక నుంచి లారీ ఢీ కొట్టింది. ప్రమాదంలో నయాబ్ రసూల్ (45) అక్కడికక్కడే మతిచెందగా, తీవ్రంగా గాయపడిన గౌస్ బాషా, వసీం ను స్థానికులు జిల్లా వైద్యశాలకు తరలించారు. కాగా లారీ డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా వెళ్లిపోయినట్లు బాధితుల కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ మద్యం తయారీ కేసులో తెనాలి వ్యక్తి

- దర్యాప్తు ముమ్మరం చేసిన ఎక్సైజ్ అధికారులు

-పరారీలో నిందితుడు శ్రీనివాసరావు

ప్రజాశక్తి తెనాలి

నకిలీ మద్యం తయారీ కేసు తెనాలిని తాకింది. పట్టణానికి చెందిన వ్యక్తిని నిందితుడిగా చేర్చిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సేకరించిన వివరాల ప్రకారం అన్నమయ్య జిల్లా ములకలచెరువులో ఇటీవల నకిలీ మద్యం తయారీ రాకెట్ గుట్టు బయటపడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఆ కేసులో మొత్తం 12 మంది నిందితులుగా పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. స్థానిక ఐతానగర్ ప్రాంతానికి చెందిన కొడాలి శ్రీనివాసరావును ఎ12గా చేర్చారు. నకిలీ మద్యం తయారు చేస్తున్న భవనం లీజు అగ్రిమెంటు శ్రీనివాసరావు పేరుతో ఉండడంతో ఆయనను ఎ12గా చేర్చినట్లు ఎక్సైజ్ అధికారులు చెప్పారు. అయితా నగర్ లోని నిందితుడు ఉండే అపార్ట్మెంట్ లోని ప్లాట్లో గుంటూరు ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వచ్చి తనిఖీలు చేశారు. ఎటువంటి నకిలీ మద్యం, దాని తయారీకి వినియోగించే సామాగ్రి వంటివి లభించలేదని, శ్రీనివాసరావు భార్య స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నట్లు సమాచారం. కాగా శ్రీనివాసరావు పరారీలో ఉన్నాడని, అతన్ని అదుపులోకి తీసుకుంటే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే శ్రీనివాసరావుకు వైసిపి నాయకులతో సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. నిందితుడు పట్టుబడితే వాస్తవాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.

ఎపి న్యాయాధికారుల సంఘం ఖండన

(మొదటి పేజీ తరువాయి)

అభ్యంతరకర వస్తువును విసిరిన చర్యను తీవ్రంగా నిరసిస్తున్నామని ఎపి జ్యుడీషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్, 12వ అడిషనల్ జిల్లా జడ్జి జి.చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యతకు, నాగరికతకు ఈ చర్య అవమానకరమని పేర్కొన్నారు. ఈ సంఘటన మొత్తం ప్రధాన న్యాయమూర్తి భారత రాజ్యాంగం నిర్దేశించిన విలువలను ఆచరణ ద్వారా నిలబెట్టే గొప్ప ఆదర్శమూర్తి అని తెలియజేస్తోందని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు తమ కర్తవ్యాన్ని మరింత పట్టుదలతో నిర్వర్తించడానికి, రాజ్యాంగం, భారత చట్టాల ద్వారా తమకు అప్పగించిన బాధ్యతలను మరింత నిశ్చయంతో నిర్వహించడానికి మరింత దృఢంగా మారుస్తాయని స్పష్టం చేశారు.

స్వచ్ఛ కృషికి అవార్డులు

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్లకు, స్వచ్ఛ గ్రామం కేటగిరీలో పొన్నూరు మండలం, ములుకుదురు గ్రామానికి, జొన్నలగడ్డ మెయిన్ అంగన్‌వాడీ కేంద్రానికి, చుట్టుగుంట రైతు బజార్‌కు రాష్ట్రస్థాయి అవార్డులు, వివిధ కేటగిరీల్లో 48 జిల్లా స్థాయి అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎపిఐడిసి అధ్యక్షులు డి.ప్రభాకర్, ఏపి లీడ్ క్యాప్ అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సభ్యులు ఆరుద్ర భూలక్ష్మి, గౌడ కార్పొరేషన్ సభ్యులు లక్ష్మీ శైలజ, డిఆర్ఓ ఖాజావలి పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని నిర్వహించిన కార్యక్రమంలో పారిశుధ్య కార్యక్రమాల్లో ఉత్తమ కృషి చేసిన వారిని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సత్కరించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ స్వచ్ఛతా ఎన్జీఓగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఎంపికవడంపై అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో 16 విభాగాల్లో 51 మంది వ్యక్తులు/సంస్థలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 9 నెలల్లో జిల్లాలోని 527 గ్రామ పంచాయతీలు, 6 పట్టణ స్థానిక సంస్థలు, 2 నగర పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాలు అమలు చేశామన్నారు. పట్టణ ప్రాంతాలలో ఇంటింటి నుండి 93 శాతం, గ్రామ పంచాయతీల్లో 50 శాతం చెత్త సేకరణ జరిగిందని, రాబోయే రోజుల్లో 100 శాతం సేకరణ లక్ష్యంగా చర్యలు చేపట్టామని చెప్పారు. స్వచ్ఛ నగరాలు, మండలాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, ఆసుపత్రులు, కార్యాలయాలు, రైతు బజార్లు, బస్ స్టేషన్లు, పరిశ్రమలు వంటి 17 కేటగిరీల్లో అవార్డులు ప్రదానం చేసినట్లు చెప్పారు. ఈ అవార్డులు కేవలం పోటీ కాదని, పరిశుభ్రత, పారిశుధ్యం పట్ల నిబద్ధతను ప్రతిబింబించే ప్రజా ఉద్యమమని అన్నారు. స్వచ్ఛ పల్నాడును సాకారం చేస్తూ ఈ ఉద్యమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛతా కార్యక్రమాల్లో సెర్ప్, మెప్మా, విద్యా సంస్థలు, ఆంగన్‌వాడీలు, ఆసుపత్రులు, పర్యాటక ప్రదేశాలను భాగస్వామ్యం చేశామన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమం ద్వారా పల్నాడు జిల్లాను పరిశుభ్రతలో అగ్రగామిగా నిలపాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముంచెత్తిన వాన

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడింది. గత మూడు నెలల కాలంలో భారీ వర్షాలకు తరచూ పైర్లు నీటమునగడం వల్ల ఈ సారి ఉత్పత్తులు ఏ మేరకు రైతులకు అందుతాయన్నదీ ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే కొల్లిపర, దుగ్గిరాల, పెదకాకాని, చేబ్రోలు మండలాల్లో 70 వేల ఎకరాల్లో వరి పైరు ప్రాథమిక దశలోనే నీట మునిగి ఎందుకు పనిరాకుండా పోయినా రైతులకు పరిహారమేమీ లభించలేదు. భారీ వర్షాలు కురిస్తే ప్రాథమిక దశలోనే పైర్లకు నష్టం ఏర్పడుతుంది. దీంతో పలు ప్రాంతాల్లో మళ్లీ విత్తనాలు నాటాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. జూన్‌లో 97.1 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 65.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జులైలో 164.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 223 మిల్లీ మీటర్లు నమోదు అయింది. ఆగస్టులో 164.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 276.3 మిల్లీ మీటర్లు, సెప్టెంబరులో 145.2 మిల్లీ మీటర్లకుగాను 245.8 మిల్లీ మీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది.

అంతర్ జిల్లా దొంగ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

థియేటర్ పరిసరాల్లో దొంగిలించిన బైకులు అమ్మడానికి తిరుగుతుండగా అదుపులోకి తీసుకుని విచారించగా మొత్తం వ్యవహారం బయటపడిందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో పాత బైకులు, అరిగిపోయిన తాళాలు ఉన్న బైకులను మారు తాళాలు ఉపయోగించి దొంగతనం చేస్తూ వాటిని అమ్ముకుంటూ మద్యం తాగుతుండేవాడని, పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచర్ల, పాత గుంటూరు, లాలాపేట, అరండల్‌పేట ప్రాంతాల్లో కూడా వాహనాలను దొంగిలిస్తున్నాడని, వీటిని తనకు పరిచయం ఉన్న పలువురుకి వాహనాలను విక్రయిస్తూ సొమ్ములు తీసుకునేవాడని తెలిపారు. గతంలో తాపీ మేస్త్రీగా పనిచేస్తూ దురలవాట్లకు బానిసై వాహనాలను దొంగతనం చేస్తున్నాడని చెప్పారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మొత్తం 50 వాహనాలను దొంగిలించగా వాటిల్లో గుంటూరు కొత్తపేటలో 14, పాత గుంటూరులో 4, లాలాపేటలో 4, అరండల్‌పేటలో 8, పిడుగురాళ్లలో 2, దాచేపల్లిలో 4, మాచర్లలో ఒకటి రికవరీ చేసినట్లు ఎస్‌పి వివరించారు. మొత్తం 50 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని, వీటిల్లో 37 వాహనాల బైకుల యజమానుల చిరునామాలు గుర్తించామని, 13 వాహనాల చిరునామాలు ఇంకా దొరకలేదని తెలిపారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా పెట్టి ఎవరైనా మరలా నేరాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన డిఎస్‌పి అబ్దుల్ అజీజ్, సిఐ వీరయ్యచౌదరి, ఎస్ఐ రమేష్, కానిస్టేబుల్స్ డి.కోటేశ్వరరావు, అనిల్, జానీబాషా, ఎం.కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, దేవభిక్షం, ఎన్ఎస్ఆర్ కోటేశ్వరరావును ఎస్‌పి అభినందించారు.

పోరాటాలతోనే చేనేతను రక్షించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

మహాసభ ప్రారంభ సూచికగా ప్రాంగణం ఎదుట సంఘం జెండాను చేనేత కార్మిక సంఘం సీనియర్ నాయకులు అనంత పిచ్చయ్య ఆవిష్కరించారు. ముందుగా సత్తెనపల్లి పాత బస్టాండ్ నుండి బయలుదేరిన చేనేత కార్మికుల భారీ ప్రదర్శన పట్టణంలోని పోలేరమ్మ గుడి, సుందరయ్య కాలనీ, కొత్తపేట, లైబ్రరీ సెంటర్, గడియార స్తంభం, తాలూకా సెంటర్ మీదుగా సాగింది. ప్రదర్శనలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు డి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన కోలాటం విశేషంగా ఆకట్టుకుంది. ఉత్తమ చేనేత రాష్ట్రపతి అవార్డు గ్రహీత కర్నాటి మురళి, సామాజిక సేవా కార్యకర్త గంజి వీరాస్వామిని సభలో సత్కరించారు. గత మూడేళ్లలో చేసిన కార్యక్రమాలపై ప్రతినిధుల సభలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.వీరబ్రహ్మం, జిల్లా కమిటీ సభ్యులు పి.ప్రభాకర్, బి.పానకాలు, జి.ఏసురత్నం, వి.చిన్నదిబ్బయ్య, ఎం.గురవయ్య, ఎస్.నాగలక్ష్మి, ఎం.బాబురాజు, ప్రజాసంఘాల నాయకులు డి.విమల, జి.రజిని, జి.ఉమశ్రీ, ఎం.హరి పోతురాజు, జె.రాజ్ కుమార్, పి.మహేష్, ఎ.వెంకటనారాయణ, పి.సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా వెంటనే ఇవ్వండి : సిపిఎం

ప్రజాశక్తి - పెదనందిపాడు : సెప్టెంబర్ 13న పిడుగుపడి చనిపోయిన అన్నపర్రు వ్యవ సాయ కార్మికులకు వెంటనే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు కోరారు. పెదనంది పాడు మండల తహశీల్దారును సోమవారం కలిసి వినతిపత్రం అందించారు. వ్యవసాయ కార్మికులు దేవరపల్లి సామ్రాజ్యం, తన్నీరు నాగేంద్రం పిడుగులతో కూడిన వర్షం రావడంతో పొలం పని నుండి ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందారు. కూలి చేసుకుని జీవించే వారి కుటుంబీకులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవా లని తహశీల్దార్‌ను కోరారు. తక్షణమే అయిదు లక్షలు ఆ కుటుం బాల వారికి అందించాలని కోరారు. మండలంలోని గ్రామాలలో రోడ్లు, డ్రైనేజ్, దళితుల స్మశాన వాటికలు, ఇళ్ల స్థలాలు, మంచి నీరు, వాడుకనీరు దుర్వాసన వంటి సమస్యలను పరిష్కరించా లని మరొక వినతి పత్రం మండల తహశీల్దారుకు ఇచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్‌బాబు, ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, అన్నపర్రు బాధిత కుటుం బాలకు చెందిన దేవరపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హౌసింగ్ కాలనీ సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి - దుగ్గిరాల : హౌసింగ్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని సోమ వా రం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద హౌసింగ్ కాలనీ అభి వృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వర్షాలు కురిస్తే కాలనీలో మురుగునీరు నిలువ ఉంటూ రోడ్లు అస్తవ్యస్తం గా మారిపోతున్నాయనీ, డ్రైనేజీ వ్యవస్థ పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. హౌసింగ్ కాలనీ నుంచి దుగ్గిరాల వరకు ఫుట్ బ్రిడ్జి నిర్మించాలన్నారు. ఈ ప్రాంతంలో

పాములు ఎక్కువగా తిరుగు తున్నాయని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అధి కార యంత్రాంగం స్పందించి పాములను పట్టించాలన్నారు. తహశీల్దార్ కార్యాలయానికి గ్రీవెన్సుకు వచ్చిన ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు కాలనీ వాసులతో తాను వచ్చి చూసి సమస్యను పరి ష్కరిస్తామని హామీని ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమనీ అప్పారావు, సిఐటియు మండల కార్యదర్శి జి.శ్రీనివాసరావు, కాలనీవాసులు సత్యనారాయణ, లక్ష్మీ పాల్గొన్నారు.

ఉద్యోగులకు సూపర్ - 6 హక్కులను అమలు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సూపర్ 6 అమలు చేస్తున్న విధంగా ఉద్యోగులకు కూడా సూపర్ 6 హక్కులు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌భాషా కోరారు. సోమవారం అంకమ్మ నగర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 12వ వేతన సంఘం కమిటీని నియమించాలని, ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న 4 డిఎలను విడుదల చేయాలని, ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత వైద్యం అందించాలని, రూ.30వేల కోట్ల బకాయిలపై స్పష్టత ఇవ్వాలని, ఉపాధ్యాయులకు, మెడికల్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న

మాట్లాడుతున్న చాంద్‌భాషా

ఉద్యోగులకు యాప్‌ల భారం తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇవన్నీ అమలు చేసి, ఉద్యోగుల పక్షపాతిగా ఉండాలన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లాషాఖాద్రి, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, నగర శాఖ కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, నాగరాజు పాల్గొన్నారు.

మాజీ ఎంపిపి కారంశెట్టి సుశీల మృతి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం మండలం గొల్లపాలెం మాజీ ఎంపీపీ కారంశెట్టి సుశీల (67) సోమవారం గుండె పోటుతో మృతి చెందారు. ఆమె మరణంతో గొల్ల పాలెంతో పాటు ఫిరంగిపురం మండలంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. 2014- 2017 వరకు టీడీపీ తరపున సుశీల అందించిన సేవలను పార్టీ నాయకులు గుర్తు చేసుకున్నారు. ఆమె భర్త, టీడీపీ నాయకులు కారంశెట్టి యోహాను, కుటుంబ సభ్యులను పార్టీ శ్రేణులు, నాయకులు పరామర్శించి సంతాపాన్ని తెలియ జేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మంగళగిరి

మృతి చెందిన వ్యక్తి

మంగళగిరి పట్టణ పరిధిలోని రత్నాల చెరువు వద్ద ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసు కుంది. గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మరణించిన వ్యక్తి వయస్సు 25 నుంచి 28 సంవత్సరాల మధ్యగా ఉండవచ్చని తెలిపారు. ఎర్రరంగు టిషర్టు, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతుడు ఎవరన్నది ఇప్పటివరకు తెలియ రాలేదని పోలీసులు తెలిపారు. గుర్తుపట్టిన వారు మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ ను సంప్ర దించాలని పట్టణ ఎస్ఐ రవీంద్ర నాయక్ విజ్ఞప్తి చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : మండలంలోని విద్యుత్ మరమ్మతుల నిమిత్తం నేడు కొన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఎఇ సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండలం పరిధిలోని తూర్పుపాలెం, నిమ్మగడ్డవారి పాలెం, కొత్తమల్లాయపాలెం, పాత మల్లాయపాలెం, గింజుపల్లివారిపాలెం, తిమ్మా పురం, మేడావారి పాలెం వంగిపురం గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ సాంబ శివరావు తెలిపారు. విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచి పోతుందని తెలిపారు.

గోశాల నిర్వాహకులకు నోటీసులు

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం అనంతవరంలో నిర్వహిస్తున్న గోశాలను రెండు రోజుల్లో సురక్షిత మైన, అనుమతి పొందిన ప్రదేశానికి తరలించాలని మండల పశువైద్యాధికారి శ్రీపతి రేణుకాదేవి గోపాల గోకులం గోసేవ ట్రస్ట్ నిర్వాహకులు తోట సురేష్‌కు సోమవారం నోటీసులు జారీ చేశారు. గోశాలలో సుమారు 360 గోజాతి పశువులు ఉన్నా యని, సరైననీడ, దాణా, సదు పాయాలు లేక ప్రకృతి విపత్తులకు గురై నీరసించి ఉన్నాయి. గోశాల సిఆర్‌డిఎకి చెందిన స్థలంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్నందున కలెక్టర్ ఆదేశాల మేరకు రెండురోజుల్లో వేరే ప్రదేశానికి తరలించాలని నోటీసులో పేర్కొన్నారు.

మాట్లాడుతున్న అరుణ

మహిళా సమానత్వం కోసం పోరాటం : ఐద్వా

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మంగళగిరి మండల రూరల్ కమిటీ మహాసభ కాజ గ్రామం సుందరయ్య భవన్లో మునగాల సంధ్య అధ్యక్షతన జరిగినది ఈ మహాసభ ప్రారంభ సూచికగా కాజా గ్రామ మహిళా సంఘం సీనియర్ నాయకురాలు సరోజినీ జండా ఆవిష్కరించారు. అనంతరం మహిళ ఉద్యమ అమరులకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం సింహాద్రి సుమ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లా కార్యదర్శి అరుణ మాట్లా డుతూ మహిళల హక్కుల కోసం మహిళల మీద జరుగుతున్న హింసదాడులకు వ్యతిరేకంగా ఐద్వా పని చేస్తుందనీ, మహిళ ఐక్యత కొరకు గ్రామ గ్రామాన మహిళలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. జాతీయ వార్షిక నివేదిక 2025 మహిళ భద్రత సూచి లో 40 శాతం మంది మహిళలు సురక్షితంగా లేరని ప్రతి ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురవుతున్నారనీ, రాత్రి వేళల్లో ప్రభు త్వ రవాణా మార్గాల్లో వినోద ప్రదేశాల్లో భద్రతకు తీవ్ర మైన తగ్గుదల ఉందని నగరాల జాబితాలో దేశ రాజధాని ఢిల్లీలో మహిళలకు రక్షణ లోపించిందని తెలిపారు. ప్రతి నాలుగు నిమి షాలకో మహిళ హింసకు గురవుతోందనీ, దీన్ని పెంచి పోషి స్తున్న వికత వినిమయదారి ధోరణుల సంస్కృతికి అడ్డుకట్ట వేయాలనీ, మద్యం మత్తు పదార్థాలు అశ్లీల వెబ్సైట్లు రద్దు చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీని తొమ్మిది మందితో ఏర్పాటు చేశామన్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా మున గాల సంధ్య, సింహాద్రి విజయలక్ష్మి, ఉపాధ్యక్షులుగా అర్దల శ్యామల, జ్యోతి సహాయ కార్యదర్శిగా కోడూరు సుజాత, కమిటీ సభ్యులుగా సింహాద్రి నిర్మల, కారు మూరు ఝాన్సీ సింహాద్రి సుమ ఎన్నుకున్నారు. అనంతరం మహిళలు సంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. ప్రజా సంఘాల నాయ కులు వుద్దంటి దుర్గారావు, భీమిరెడ్డి కోటీశ్వరి, సత్యమారెడ్డి, గాదె మాధవరెడ్డి ఎం.అరుణ బేతిశిరీష, అవుతూవిజయలక్ష్మి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరామిరెడ్డి

ఉద్యోగులు పోరాటానికి సిద్ధం కండి

ప్రజాశక్తి - తాడేపల్లి

విజయవాడలో మంగళవారం చేపట్టే సమ్మెకు అన్ని ఉద్యోగ సంఘాలు, ఉద్యోగులు హాజరు కావాలని రాష్ట్ర ప్రభు త్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు కే.వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తాడేపల్లి గోవర్ధనగిరిలోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమాన్ని ఏపీఎన్జీవో లీడ్ చేయాలని, మేము వారికి మద్దతు ఇస్తామన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అనేక ఎన్నికల హామీలు ఇచ్చి, నేటికి నెరవేర్చలేదని విమర్శించారు. తమ సమస్యల పరిష్కారం కోసం అన్నిరకాల ఉద్యోగులు రోడ్డు పైకి వచ్చి ధర్నాలు చేసినా స్పందించిన పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఉద్యోగులకు కనీసం అపా యింట్ మెంట్ ఇచ్చి వారితో మాట్లాడడానికీ సుముఖంగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్‌గా రావలసిన డిఏలు కూడా ప్రభుత్వం విడుదల చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 4డిఏలు పెండింగ్ పెట్టిందని విమ ర్శించారు. 16 నెలల కాలంలో 1వ తారీకు జీతాలిచ్చిన పరిస్థితి లేదని, సచివాలయ ఉద్యోగుల పరిస్థితి మరింత ఘోరంగా ఉం దని తెలిపారు. పి4, సర్వేల పేరుతో మెంటల్ గా వేధిస్తున్నారన్నారు. అప్కోస్‌లో ఉన్న ఉద్యోగులను తొల గించవద్దని కోరారు. సమావేశంలో ఆసంఘం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

GENERAL NOTICE

IN THE COURT OF THE ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION):: NARASARAOPET

I.P No: 23 / 2025

BETWEEN :

Kanchanapalli Nagaraju, S/o.Seetharamaiah, Supervisor in Petrol Bunk, previously he is residing at Door No. 7-145, 2nd Line, Gandhi Peta, Near Indian Overseas Bank, Chilkaluripet, Palnadu Dt, presently residing at Door No. 7-76, Gabblivari Street, Revenue Ward No.4, C/o. Kothapalli Manjula, Chilakaluripeta Town, Palnadu Dt.

...Petitioner

And

1)Joolaganty Venkata Dilip, S/o.(late) Veera Swamy,R/o. 2nd Line, Pandiripuram, Chilakaluripet, C/o.M. Jagannadham and J.S. Prasad,Opp. MRO Office, Oil Bunk. H.P. Petrol Bunk, Kasthuribai Road. Chilakaluripet. Palnadu Dt.,2)Alla Sitha Rami Reddy, S/o.not known to the petitioner,R/o.C.R. Colony Near Park, Chilakaluripet, Palnadu Dist.,3)Dulipalla Venkata Rao, S/o.Not Known to the) Petitioner,R/o.NTR Colony, N.R.T.Road, Chilakaluri Peta, 4)Dasari Bhavani, W/o.Prasad,R/o.Cake Bank bakery backside.Opp.Dasari Ramu house,Nalla Cheruvu.Guntur Town &Dt.,5)Shaik Mastan Vali. S/o, not known to the petitioner,R/o.Boppudi(V),Chilakaluripet, Palnadu Dist.,6)The Official Receiver, Guntur.

...Respondents

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్ సాల్వెంట్‌గా డిక్లేర్‌చేయమని దాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైన అభ్యంతరములు ఉంటే తెలుపుకొన వలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది:28-10-2025కి** వాయిదావేసి నారు. కావున ఆరోజున **ఉ॥గం॥10:30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీతరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు).

వాయిదా తేది:28-10-2025.

DASARI SRINIVASA RAO,
Advocate for Petitioner, Guntur

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జివారి కోర్టులో.

O.S.No. 140/2023.

బిట్వీన్:

దివ్వెల సుందరరాజ స్వామి ...వాది.

వర్సెస్

దివ్వెల దేవి కళ్యాణి మరియు ఇంకొకరు ...ప్రతివాదులు.

To:

(2వ ప్రతివాది) దివ్వెల శ్రీమన్నారాయణ,
S/o. లేట్ రమాకాంతం, హిందూ, వయస్సు 48 సంవత్సరాలు, సివిల్ ఇంజనీర్, ఫ్లాట్ నెం.102, శ్రీ లక్ష్మి దేవినేని అపార్ట్ మెంట్, 1వ లైన్, రాజేంద్రనగర్, గుంటూరు, గుంటూరు జిల్లా,
Cell No.99087 66900, 93296 40827.

పైనెంబర్ దావాలో వాది మీమీద పర్మనెంట్ ఇంజక్షన్ కోసం దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీకు ఎన్ని మార్లు సమన్లు పంపిన సదరు సమన్లు ముట్టక కాలయాపన చేయుచున్నారు అని శ్రీ కోర్టు వారు భావించి సదరు సమన్లు ఈ ప్రకటన ద్వార జారి అగుటకు ఉత్తర్వులు జారీచేసి యున్నారు. కావున మీకు పైనెంబర్ గల దావాలో ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఎడల ది. 15-10-2025 ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్ట్ వారి ఎదుట మీరు గాని మీ తరపున న్యాయవాది గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనవలసినది. లేని యెడల మీపరోక్షమున దావా విచారించి తిర్మనింపబడునని ఈ ప్రకటన ద్వార తెలియపరచడం అయినది.

// కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు //

హియరింగ్ తేది : 15-10-2025.

ఇట్లు
శ్రీకాంత్ ఠాకూర్,
రామకృష్ణ ఠాకూర్,
యం.అశోక్ కుమార్,
ఆర్.మోహనరాణి,
చుక్కా సాయి మహంత్,
దారా త్రివేణి,
న్యాయవాదులు,
C/o. THAKUR'S OFFICE,
13-31-1, కొత్తపేట,
పేరాల.

నోటీసు

మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

I.A. 919/2024 OS 152/2017 IA 920/2024

బిట్వీన్

చల్లా బిందుప్రియ ....వాది

వర్సెస్

1. చల్లా వెంకట రామారావు
2. చల్లా @ కొతారు వెంకాయమ్మ

మానసిక వికలాంగురాలు rep by her mother కొతారు నాగేంద్రం

టు

చల్లా @ కొతారు వెంకాయమ్మ W/o late ఆదినారాయణ, మానసిక వికలాంగురాలు rep by her mother కొతారు నాగేంద్రం W/o రత్తయ్య, 72 సం॥లు, పాకాలపాడు గ్రామం, సత్తెనపల్లి మండలం.

పై ఐ.ఎ.ల నందు మీకు అనేక పర్యాయములు పోస్ట్ ద్వారాను, కోర్టు ద్వారాను నోటీసు పంపియున్న సదరు నోటీసులు మీకు చేరనందున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు అందజేయమని ఆదేశాలు జారీ చేసియున్నారు. పై నెంబరు ఐ.ఎ.ల నందు మీరు నోటీసు అందజేయు నిమిత్తం ది. 07-10-2025నకు వాయిదా అయివున్నది. మీరు స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ ది. 07-10-2025 పై కోర్టు హాజరు కాగలరు. లేనియెడల మీకు ప్రతికూలంగా ఆదేశాలు జారీ చేయబడును.

చిలుకా చంద్రశేఖర్,
న్యాయవాది.

మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో...

O.S. 709/ 2024

మామిళ్ళపల్లి జ్యోతి ....వాది

Vs

తిరుక్కోళ్ళ రవి ... ప్రతివాది

To :

తిరుక్కోళ్ళ రవి S/o ఆంజనేయులు,
నివాసము డోర్ నెం. 6-118, నీలకంతేశ్వరస్వామి గుడి వద్ద, తహశీల్దార్ ఆఫీసు రోడ్డు, అచ్చంపేట పోస్టు & మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలో, వాది మీపై ప్రో నోటు బాకీ వసూలు నిమిత్తము పై కోర్టు నందు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారా మీకు పలుమార్లు సమన్లు పంపగా, మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకోనందున, శ్రీకోర్టువారు మీకు ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తమై ఉత్తర్వులు జారీ చేసినందున ది.16-10-2025 వ తేదీ ఉ॥10-30 ని॥ లకు, మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా వకీలు ద్వారాగాని హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపు కోవలసినది. లేనియెడల, మీ పరోక్షమందు, చట్ట ప్రకారము తీర్మానము చేయబడునని ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం.

వాయిదా తేది. 16-10-2025

శ్రీ యం. సుబ్బారావు
వాది తరుపు అడ్వకేట్,
నరసరావుపేట. సెల్. 9866738537

THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE: AT GUNTUR

I.A. 326 / 2025 IN O.S.No.196/1999

Between :

Peddinti Lokanath .... Petitioner/ Defendant No.30

And:

Rayapati Appaiah (Died)
Rayapati Veeraiah and 64 others

... Respondents/Plaintiffs No. 1 to 23
Defendants No. 1 to 29 & 31 to 44

TO

2. Rayapati Veeraiah S/o Narsaiah, aged 60 years, Cultivation, R/o Guntur, Guntur District. (P2)
3. Rayapati Nageswara Rao S/o Seshaiah, R/o Sathuluri Homes, Near Little Flowers Schools, 1/2 Vidyanagar, Guntur. (P3)
4. Gollapudi Rajya lakhsmi, W/o Subbarao, Cultivation, R/o Chandramouli Nagar, Guntur. (P4)
5. Nalluri Balaji, S/o Bhaskara Rao, R/o Chandramouli nagar, Guntur. (P5)
6. Pinnamaneni Radha Krishna Murthy, (P6) S/o Sivaiah, R/o Guntur, Guntur District.
7. Pinnamaneni Parvathi, D/o Rambabu W/o Radha Krishna Murthy, R/o Guntur, Guntur District. (P7)
10. Sakkurti Padma, W/o T.V.Narahari, R/o Siripuram (v) Medikondur (m), Guntur District. (P10)
11. Sakkurti Vijayalakshmi, D/o Ramaiah, R/o Chandramoulingar, Guntur City (P11)
14. Yadlapalli Sitaramaiah S/o Naigaiah, R/o 2nd Line, Nayudupet, Koretipadu, Guntur City and District. (P14)
26. Peddinti Desika Giridhara Kumar, S/o Narasimha Charyulu, R/o Chirukupalli (v) & Mandal, Guntur District. (D3)
27. Peddinti Giridhara Mohan Kumar, S/o Narasimha Charyulu, R/o Chirukupalli (v) and Mandal, Guntur District. (D4)
30. Peddinti Bala Krishna Bhavya Roop, S/o Murali Ranganadha Desika Ayyanagar, R/o 7-15-16, Vallurivari thota, Donka Road, Guntur. (D7)
31. Peddinti Venkata Rama Desikar, S/o Murali Ranganadha Desika Ayyangar, R/o D.No.7-15-16, Vallurivari thota, Donka Road, Guntur. (D8)
32. Peddinti Gopinath, S/o Murali Ranganadha Desika Ayyangar, R/o 7-15-16, Vallurivari thota, Donka Raod, Guntur. (D9)
33. Peddinti Srinivasa Kishore, S/o Murali Ranganadha Desia Ayyangar, R/o 7-15-16, Vallurivari thota, Donka Raod, Guntur.(D10)
35. Peddinti Yadavendra Narasimha Kishore, S/o Kulashekara Ayyangar, R/o Kolakaluru (v) & Mandal, Guntur District. (D12)
36. Peddinti Dilepa Chakravarthi, S/o Kulashekara Ayyangar, R/o Kolakaluru (V) & Mandal, Guntur District. (D13)
37. Peddinti Srikrishna, S/o.P. Kula Sekhara Ayyangar, R/o Kolakaluru (V) & Mandal, Guntur District. (D14)
40. Karasani China Venkata Reddy (Died) (D17)
41. KanthamBalaramireddy, S/o Veera Reddy, R/o Guntur District. (D18)
42. MunagaViramma S/o Sambireddy, R/o Guntur, Guntur District. (D19)
44. Chebrolu Rajendra Prasad S/o Hanumaiah, R/o Guntur, Guntur District. (D21)
45. Chebrolu Gandhi S/o Hanumaiah, R/o Guntur, Guntur District. (D22)
46. Chebrolu Kumari, D/o Hanumaiah, R/o Guntur, Guntur District. (D23)
47. Chebrolu Narendra S/o Hanumaiah, R/o Guntur, Guntur District. (D24)
49. Peddinti Kalyani, (died) W/O P.V.M.R.D.Ayyangar, R/o 7-15-16, Vallurivari Thota, Donka Road, Guntur. (D26)
50. Ayiti Satya Seela Vasundara, W/o Sridhar, R/o Cherukupalli (v) & Mandal, Guntur District. (D27)
58. Peddinti Yasoda Krishna Priya, D/o Late KhagaVihar, R/o D.No.4-7-82, Seetharamaswamy Temple, Koritepadu, (D36)
60. Peddinti Kishore, 28 years, S/o (Late) P.K.Ayyangar, R/o Kolakaluru (v) & Mandal, Guntur District. (D38)
62. Peddinti Krishna, S/o Late P.K.Ayyangar, R/o Kolakaluru Village and Mandal, Guntur District. (D40)
63. Peddinti Rangavalli, Aged about 44 years, D/O (Late) P.K.Ayyangar, R/o Kolakaluru Village and Mandal, Guntur District. (D41)
64. Peddinti Siri, D/O (Late) P.K.Ayyangar, R/o Kolakaluru Village and Mandal, Guntur District. (D42)
65. Peddinti Sailu, D/o (Late) P.K.Ayyangar, R/o Kolakaluru Village and Mandal, Guntur District. (D43)
66. Peddinti Radha, D/o (Late) P.K.Ayyangar, R/o Kolakaluru Village and Mandal, Guntur District. (D44)

పై నెంబరు I.A. లో రెస్పాండెంట్ కి పలుమార్లు నోటీసులు తీసుకోకపోవడంతో, వారికీ నోటీసు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని 16-09-2025 న కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున 15-10-2025 / 10-30 ని॥ లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

DHONVAN KRISHNA, B.Tech., LLB
P.Bala Murali Krishna,
ADVOCATES
Cell: 9248483148

అగ్రహార భూముల రైతులకు పట్టాలివ్వండి

ప్రజాశక్తి - వినుకొండ

నూజెండ్ల మండలంలోని కొండ్రప్రోలు 2224 ఎకరాలు, అప్పాపురం 2260 ఎకరాలు, తిమ్మాపురం 1840 ఎకరాల అగ్రహార భూములు ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు వెంటనే ఇవ్వాలని రైతుసంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్‌లో అగ్రహార భూముల రైతులతో కలిసి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ అగ్రహారాల కింద కొండప్రోలు, ములకలూరు, కొత్తపాలెం, గొల్లపాలెం, త్రిపురాపురం, పెరుమాళ్లపల్లె, అప్పాపురం, మారెళ్లవారిపాలెం, కమ్మవారిపాలెం, బొప్పూడివారిపాలెం, తిమ్మాపురం, సాఇనగర్, గాంధీనగర్, రవ్వారం, రాముడుపాలెం, వేమల గ్రామాలకు చెందిన సన్న, చిన్న కారు రైతులు భూములు సాగు చేస్తూ కుటుంబాలు పోషించుకుంటున్నారని చెప్పారు. ఈ భూములు ఏళ్ల తరబడి అగ్రహారికులు, వ్యక్తులు పేర్లు మీద ఉండటం, రైతులకు పాసు పుస్తకాలు లేకపోవటం తదితర కారణాలతో బ్యాంకులు, సొసైటీల నుండి నుండి వ్యవసాయ రుణాలు దక్కడం లేదని, రైతులు అధిక వడ్డీలకు అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1950 ఈనామ్ రద్దు చట్టం ప్రకారం 1950 ముందు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు రైట్ ఆక్యుపై సర్టిఫికేట్ ఇచ్చి చట్టబద్ధం చేయాల్సి ఉన్నా అధికారులు ఆ పని చేయకుండా ఏళ్ల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పించుకుంటున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ డబ్బులు అగ్రహార భూముల రైతులకు అందటం లేదదని తెలిపారు. కొండ్రప్రోలు, అప్పాపురం, తిమ్మాపురం అగ్రహార భూములు బెంగుళూరు వారి ఉత్తర మఠాది పతులు, బ్రాహ్మణ అగ్రహారికుల చేతుల్లో ఉన్నాయని, ఇప్పటికే కొంత భూమిని పీఠాదిపతులు, బ్రాహ్మణ అగ్రహారీకులు రిజిస్ట్రేషన్ చేయడం, కొంత భాగం రైతుల మధ్య అగ్రిమెంట్ చేసుకొని అమ్మకాలు, కొనుగోలు చేసుకున్నారని చెప్పారు. 2007లో కొండ్రప్రోలు భూములను రైతులకు తెలియకుండా 1600 ఎకరాలను వినుకొండ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించగా రైతులు పోరాడి రద్దు చేయించారని తెలిపారు. 2015లో కొండ్రప్రోలు, 2022లో అప్పాపురం, తిమ్మాపురం గ్రామాల్లో రీసర్వే చేశారని, ఈనామ్ భూములకు పాసుబుక్, అన్‌లైన్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనిమీద త్వరగా నిర్ణయం తీసుకొని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేకూరి సురేష్ రాజా, అగ్రహారం రైతులు ఆళ్ల రెడ్డి, బ్రహ్మయ్య, ప్రతాపరెడ్డి, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు, నాయకులు

ఎత్తిపోతల జలపాతానికి భారీగా వరద

ప్రజాశక్తి - విజయపురిసౌత్

భారీ వర్షాలకు పర్యాటక ప్రాంతమైన ఎత్తిపోతల జలపాతం వరద నీటితో జలకళను సంతరించుకుంది. ఎగువ ప్రాంతాల్లో వానల కారణంగా ఈ సీజన్‌లో మూడోసారి ఎత్తిపోతలకు వాగులు, అటవీ మార్గాల ద్వారా వరద వచ్చి చేరుతోంది. నల్లమల నుంచి పరవళ్లు తొక్కుతూ వచ్చే మూడు వాగుల సంఘమమే ఎత్తిపోతల జలపాతం. ఈ నీరు 70 అడుగుల ఎత్తు నుంచి కిందకు ప్రవహిస్తూ ఉండటంతో జలపాతం నయాగరా అందాలను తలపిస్తోంది. మాచర్ల నుండి నాగార్జునసాగర్ మార్గంలో 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఎత్తిపోతల జలపాతం 70 అడుగుల ఎత్తయిన జలపాతం. కృష్ణానది ఉపనది అయిన నక్కవాగు, చంద్రవంక వాగు, తుమ్మల వాగు కలయికే ఈ సుందర జల పాతం. చుట్టూ ఎత్తయిన కొండలు, దట్టమైన అడవులు పాల నురగల జలపాతాలతో పర్యాటకులను ఎంతో అబ్బురపరుస్తోంది. ఎత్తిపోతల చూసేందుకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని పర్యాటకులు తరలివస్తున్నారు. జలపాతం సుమారు 3 కిలోమీటర్లు ప్రవహించి చివరకు కృష్ణా నదిలో కలుస్తుంది.

పల్నాడు కలెక్టర్ గ్రీవెన్స్‌కు 149 అర్జీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పిజిఆర్ఎస్) వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. నరసరావుపేట కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి మురళి 149 అర్జీలను స్వీకరించారు.

స్థలం కబ్జాతోపాటు దాడి

తరతరాలుగా అనుభవిస్తున్న 4 సెంట్ల స్థలం వారసత్వంగా 1970లో తనకు సంక్రమించిందని, కరోనా సమయంలో ఆ స్థలాన్ని సమీపంలోని ఒకే కుటుంబానికి చెందిన బోయిన కోటేశ్వరరావు, రమణ, కేశవులు ఆక్రమించారని, స్థలంలో ఉన్న బావిని పూడ్చి ప్రహరీ నిర్మించారని చిలకలూరిపేట పట్టణం రాగన్నపాలెం 28 వార్డుకు చెందిన మాగులూరి నాగమల్లేశ్వరరావు ఫిర్యాదు చేశారు. తన కుటుంబానికి ఆధారమైన స్థలాన్ని కుటుంబ అవసరాల దృష్ట్యా మరో వ్యక్తికి విక్రయించేందుకు ఒప్పందం చేసుకోగా ఆక్రమణ దారుల వేధించారని, దీంతో విక్రయ ఒప్పందం చేసుకున్న వ్యక్తి కోర్టును ఆశ్రయించగా కోర్టు విక్రయ ఒప్పందం చేసుకున్న వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయాలని తీర్పునిచ్చిందని తెలిపారు. అయితే కోర్టు తీర్పును సైతం ఆక్రమణ దారులు ఖాతరు చేయకుండా స్థలంలోకి ప్రవేశించి చదును చేశారని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు.

కొండమోడు-పేరేచర్ల రహదారి నిర్మాణం వేగవంతం చేయండి

పల్నాడు జిల్లాలో కొండమోడు-పేరేచర్ల మధ్య నిర్మిస్తున్న జాతీయ రహదారి 167 ఏజి పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టరును పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. జాతీయ రహదారులు 167 ఏజి, 167 ఏ నిర్మాణ పనులపై నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో తన ఛాంబర్‌లో సోమవారం సమీక్షించారు. పిడుగురాళ్ల-సత్తెనపల్లి-పేరేచర్ల రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటంతో హైదరాబాద్ వెళ్లే వాహనాల రద్దీ ఇబ్బందిగా మారిందన్నారు. ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తీర్ణ పనులు ముందుగా ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. నకరికల్లు-ఒడరేవు జాతీయ రహదారి 167 ఏ నిర్మాణ కోసం భూసేకరణకు రైతులకు ఆమోదయోగ్యమైన ధరను నిర్ణయిస్తామన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, జాతీయ రహదారుల ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ సంజీవ రాయుడు పాల్గొన్నారు.

మాచర్లలో పశువుల హాస్టల్ నిర్మాణానికి చర్యలు

సిఎం చంద్రబాబు ఇటీవల మాచర్ల నియోజకవర్గ

పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు పశువుల హాస్టల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. మాచర్లలో పశువుల హాస్టల్ ఏర్పాటు, జిల్లాలో నూతన కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుపై అధికారులతో కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. పశువుల సంఖ్య ఆధారంగా హాస్టల్ నిర్మాణ ప్రణాళిక తయారు చేయాలని మాచర్ల మున్సిపల్ కమిషనర్‌ను, స్థల సేకరణకు తహశీల్దార్ కిరణ్‌ను ఆదేశించారు. నివాసాలకు దూరంగా హాస్టల్ ఉండేలా చూడాలన్నారు. ఈ నిర్మాణం పూర్తయితే ఆ ప్రాతంలోని గేదెలను అందులో ఒకేచోట ఉంచే ఏర్పాట్లు చేయనున్నారు.

కేంద్రీయ విద్యాలయానికి తాత్కాలిక భవనం అప్పగించండి

నరసరావుపేట సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయం నిర్వహణకు అన్ని వసతులతో కూడిన తాత్కాలిక భవనం అప్పగించాలని డిఇఒ ఎల్.చంద్రకళను కలెక్టర్ ఆదేశించారు. 5 నుంచి 10 ఎకరాల అనువైన స్థలం సేకరించాలన్నారు. మాచర్లలో ప్రతిపాదన దశలో ఉన్న మరో కేంద్రీయ విద్యాలయానికి నీటి సరఫరా అందించే విషయంలో సహకరించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఒ మురళి, ఆర్డీఓలు రమణాకాంత్‌రెడ్డి, మురళీకృష్ణ, తహశీల్దార్లు వేణుగోపాలరావు, కిరణ్ పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న కెసిపి జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ

కెసిపికి స్వచ్ఛ అవార్డు

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీకి, ప్రభుత్వ వైద్యశాలకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు దక్కాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మెరుగైన ఫలితాలు చూపించిన సంస్థలకు ప్రభుత్వ కార్యాలయాలకు సోమవారం అవార్డులను అందజేసింది. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ యూనిట్‌కు, పట్టణ ప్రధాన ప్రభుత్వ వైద్యశాలకు అవార్డులను ప్రకటించారు. కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ వి.వెంకటరమణ, ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ కెపి చారి అవార్డులను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల, నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద్‌బాబు నుండి అందుకున్నారు. వీరిని పలువురు అభినందించారు.

విద్యుత్ జెఎసి సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈనెల 15 నుండి చేపట్టనున్న నిరవధిక సమ్మె పోస్టర్‌ను నరసరావుపేట పట్టణంలోని విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. నాయకులు ఆర్.బంగారయ్య మాట్లాడుతూ విద్యుత్ కార్మికులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలన్నారు. సమ్మె కాలంలో విద్యుత్ వినియోగదార్లకు కలిగే అసౌకర్యానికి యాజమాన్యమే బాధ్యత వహించాలన్నారు.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం ప్రారంభించారు. 19వ వార్డులో వంతెనను, 23వ వార్డులో మెటల్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం సాయికృష్ణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని సాయికృష్ణతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు డి.నాగేశ్వరావు, వై.రామస్వామి, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

డాక్టర్ సింగరాజు సాయి కృష్ణతో కేకును కట్ చేయుస్తున్న ఎమ్మెల్యే

రాజీవ్ గృహకల్ప నివాసితులకు
ఇచ్చిన హామీని నెరవేర్చాలి

- పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాల కోసం మూడు రోజులు దీక్షలు..
- 17న ఎంటిఎంసి కార్యాలయం వద్ద ధర్నా

శిథిలావస్థలో ఉన్న రాజీవ్ గృహకల్ప సముదాయం, గృహకల్ప వాసులతో మాట్లాడుతున్న సిపిఎం బృందం

ప్రజాశక్తి - మంగళగిరి

రాజీవ్ గృహకల్ప వాసులకు ఎన్నికలకు ముందు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం ప్రతినిధి బృందం స్థానిక రాజీవ్ గృహకల్ప ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గృహకల్ప నివాసులు పడుతున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. రామారావు మాట్లాడుతూ వర్షం వస్తే గృహకల్ప నివాసాలన్నీ నీళ్లు కారుతున్నాయని అన్నారు. వెంటనే వాటికి మరమ్మతులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకే ఇంట్లో రెండు కాపురాలు కూడా ఉంటున్నాయని, ప్రభుత్వం ఎన్నికలకు ముందు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ప్రతి పేదవానికి రెండు సెంట్లు స్థలము ఇచ్చి హామీని నిలబెట్టుకోవాలని కోరారు. అదేవిధంగా మంగళగిరి నియోజకవర్గంలో 40 వేల మంది పేదలు వివిధ ప్రాంతాలలో ప్రభుత్వ పోరంబోకు భూముల్లో ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారికి కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా 20 వేల మందికి ఇళ్ల పట్టాలు వచ్చాయని తెలిపారు. ఇంకా ఇళ్ల పట్టాలు 20వేల మందికి ఇవ్వాల్సి ఉందన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి వి.వి. జవహర్‌లాల్ మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప నిర్మాణం చేసి 16 సంవత్సరాలు అయిందన్నారు. ఇక్కడ నివాసం ఉంటున్న కుటుంబాల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాగునీటిలో మురుగునీరు వచ్చి తాగటానికి ఇబ్బంది పడుతున్నట్లుగా తెలిపారు. ఈ సమస్యలను లోకేష్ పరిష్కరించాలని కోరారు. ఈనెల 13, 14,15 తేదీలలో మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు ఎస్.ఎస్.చెంగయ్య మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు, వివిధ ప్రాంతాల ప్రజలు పడుతున్న సమస్యల పరిష్కారానికై ఈనెల 17వ తేదీన మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా జరుగుతుందని తెలిపారు. ధర్నా కార్యక్రమానికి ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాలు కోసం పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

గెలిచిన తర్వాత మంత్రి నారా లోకేష్ కన్నెత్తిచూడలేదు : గృహకల్ప వాసులు..

ఎన్నికలకు ముందు మంత్రి నారా లోకేష్ ఈ ప్రాంతానికి వచ్చి మీరు పడుతున్న ఇబ్బందులను గెలిచిన తర్వాత తీరుస్తానని హామీ ఇచ్చారని, కానీ నేటి వరకు కన్నెత్తి చూడలేదని గృహకల్ప వాసులు వాపోతున్నారు. స్లాబులు కూలిపోయే విధంగా ఉన్నాయని తెలిపారు. మురుగునీరు పారుదల సక్రమంగా లేక దోమల బెడదతో అనారోగ్యాలకు గురవుతున్నామని వాపోయారు. భయం భయంగా నివాసాల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రాత్రి సమయంలో విష సర్పాలు కూడా వస్తున్నాయని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి లోకేష్ ఇచ్చిన హామీ మేరకు గృహాలకు మరమ్మతులు చేయాలని, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పరచాలని, తాగునీరు మురుగులు రాకుండా చూడాలని కోరారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : పారిశ్రామికవేత్తలకు భూములను కట్టబెట్టడానికి కొత్త చట్టాలను తీసుకొచ్చి వేల ఎకరాలు అప్పనంగా కట్టబెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వటానికి ఎందుకు సంకోచిస్తున్నారు. యువగళం సందర్భంగా మంత్రి లోకేష్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 20వేల మందికి ఇళ్లస్థలాలు లిస్టు ప్రకటించాలని రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని సిపిఎం మంగళగిరి మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు డిమాండ్ చేశారు. ఆత్మకూరులో సోమవారం సిపిఎం విస్తృత సమావేశం దేపూరు పద్మనాభ శర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ అక్టోబర్10వ తేదీ వరకు జరిగే పాదయాత్రలు, ఇళ్ల స్థలాల కోసం సచివాలయాల వద్ద జరిగే ఆందోళనలను, 13 14 15 తేదీల్లో మంగళగిరి ఎంటీఎంసీ కార్యాలయం వద్ద జరిగే రిలే నిరాహార దీక్షలను, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఈనెల 17న ఇళ్ళు లేని పేదలందరూ వ్యక్తిగత అర్జీలు తీసుకొని మంగళగిరిలోని మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగే మహా ధర్నాకు తరలిరావాలని కోరారు. అనంతరం ఇళ్ల స్థలాల కొరకు ఆందోళన ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆత్మకూరు గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం అజయ్ కుమార్ సహాయ కార్యదర్శి బిట్రా రాంబాబు చిట్టేల సీతారామాంజనేయులు, ఆనందం, బాబ్జి, చిట్టేల జనార్ధనరావు, చిట్టేల గిరిధరరావు పాల్గొన్నారు.

13గంటల పనిని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కూటమి ప్రభుత్వం కార్మికులతో 13 గంటలు పని చేయించాలంటూ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో నవులూరులో కార్మికులు నిరసన తెలిపారు. ఈ నిరసనలో సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి మాట్లాడుతూ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ పని గంటలు పెంచి కార్మికులను బలి పశువులుగా చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను కార్మికులంతా సంఘటితంగా త్రిప్పి కొట్టాలని కోరారు. 150 సంవత్సరాల క్రితం బానిస చాకిరికి వ్యతిరేకంగా కార్మికులు పోరాడి తమ ప్రాణాలను బలిదానం చేసి ఎనిమిది గంటల పనిని సాధించుకున్నారని అన్నారు. ఆనాటి నుండి అమలవుతున్న ఎనిమిది గంటల పనిని కూటమి ప్రభుత్వం 13 గంటలుగా మార్చి కార్మికులను మరల బానిసలుగా మార్చే విధానాన్ని ప్రవేశపెట్టాలని చూస్తే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని రవి హెచ్చరించారు. కార్పొరేట్ల మెప్పు కోసమే ప్రభుత్వం పని గంటలు పెంచిందని మహిళలతో నైట్ షిఫ్టులు పని చేయించాలని తీర్మానం చేసిందని కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వ విధా నాలపై కార్మిక వర్గం సమర శంఖం పూరించాలని రవి కోరారు. పెంచిన పనిగంటలను ఉప సంహరించుకునే దాకా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆలపాటి

మున్సిపల్ మాస్టర్ ప్లాన్ విజన్ 2047పై సమీక్ష

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘం మాస్టర్ ప్లాన్, విజన్ డాక్యుమెంట్ తయారీపై సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో సమీక్ష సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘానికి మాస్టర్ ప్లాన్ తయారీ బాధ్యతను సిఆర్‌డిఏ అధికారులు మెసర్స్ ఆర్ వి ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ లిమిటెడ్ కు అప్పగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానికులు, వివిధ సంస్థల ప్రతినిధుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు మెస్సర్స్ ఆర్‌వి ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ బృందం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సీనియర్ అర్బన్ ప్లానర్ రజని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ప్లాన్ వివరించారు. సమావేశంలో చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ జె.రామ అప్పలనాయుడు, మున్సిపల్ ఆర్‌డి మధుసూదన రావు, ఏసిపి శివన్నారాయణ, మాస్టర్ ప్లాన్ టీం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేంద్రమంత్రి మంత్రి రామదాస్ అధవాలే, నృత్య రూపాలు ప్రదర్శిస్తున్న కళాకారులు

భవిష్యత్‌లో కూటమి ప్రభుత్వంతో కలిసి పని చేస్తాం : కేంద్ర మంత్రి

ప్రజాశక్తి - మంగళగిరి

భవిష్యత్‌లో కూటమి ప్రభుత్వంతో భారత రిపబ్లిక్ పార్టీ (ఏ) పని చేస్తుందని కేంద్ర సామాజిక న్యాయ మంత్రి రామదాస్ అధవాలే అన్నారు. స్థానిక రాయల్ కన్వెన్షన్‌లో ఉచిత వినికిడి మిషన్ నమోదు కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆర్‌పిఐ (ఏ) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి అధ్యక్ష వహించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా బ్రహ్మానందరెడ్డి నేతృంలో బలోపేతం అవుతుందని అన్నారు. రైతు, దళిత, గిరిజన ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అన్ని ధర్మాలను గౌరవిస్తూ ప్రజల సమస్యలపై పోరాడే పార్టీ రిపబ్లిక్ పార్టీ అని అన్నారు. రానున్న రోజుల్లో భవిష్యత్ కార్యాచరణను ఏర్పాటు చేసుకొని ప్రజా సమస్యలపై పోరాడేందుకు ప్రణాళికను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. టిడిపి పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అవినీతిపరుడైన జగన్ను ఓడించేందుకు ఆర్‌పిఐ పార్టీ కూటమితో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్పిఐ పార్టీ ఓట్లు కూడా టిడిపి కూటమి ప్రభుత్వానికి వేసి గెలిపించాలని అనడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. కార్యక్రమంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు సీమ అధవాలె, ఆర్‌పిఐ పార్టీ నాయకులు జాన్ భాస్కర్, ప్రముఖ పారిశ్రామిక వేత్త నన్నపనేని నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందలాదిమందికి చెముడు పరీక్షలు నిర్వహించి పేర్లను నమోదు చేశారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కళాకారులచే నృత్య రూపాలను ప్రదర్శించారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

307వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 307వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకుడు కే స్టీవెన్, వై సాంబశివరావు, తుపాకుల నాగేశ్వరావు ప్రారంభించారు. దీక్షల్లో షేక్ ఇమాంబి, ఈదులమూడి శారమ్మా, వేము రిబ్కా, దామవరపు సువర్ణకుమారి, డి.నాగేశ్వరావు కూర్చున్నారు. కార్యక్రమంలో సిహెచ్.పిచ్చయ్య, గురవయ్య, వై.సుబ్బారావు, టి.దుర్గాభవాని, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

పిచ్చిచెట్లను తొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది

పిచ్చి చెట్ల తొలగింపు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పోలీస్ స్టేషన్ ముందుగా పెద్ద ఎత్తున పెరిగిన చెత్తను, పిచ్చి చెట్లను పారిశుధ్య కార్మికులు సోమవారం తొలగించారు. పెద్ద ఎత్తున ఇక్కడ గడ్డి మొలవడంతో, విష కీటకాలు సంచరిస్తున్నాయ నీ స్టేషనుకు వివిధ పనుల మీద వచ్చే బాధితులు వాపోతున్నారు. చెట్లు పెరిగి గుబురుగా ఉండటంతో ప్లాస్టిక్ బాటిల్స్ తదితర వ్యర్థాలను అక్కడే పడేస్తున్నారు. పారిశుధ్య సిబ్బంది ఆ ప్రాంతమంతా శుభ్రం చేయడంతో పోలీసు అధికారులు అభినందనలు తెలిపారు.



అర్జీ అందజేస్తున్న సిపిఎం నాయకులు

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి - కొల్లిపర

గుదిబండివారిపాలెం హౌసింగ్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. అంనంతరం గ్రీవెన్స్‌లో డిప్యూటీ తహశీల్దార్ రాజేష్‌కు కాలనీవాసులతో కలసి సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి అర్జీ సమర్పించారు. స్పందించిన ఎంపీడీవో వి.విజయలక్ష్మి ఈవోపీఆర్డీ భార్గవ్ పంచాయతీ కార్యదర్శి అలకానందతో కలసి కాలనీనికి వెళ్లి సమస్యను పరిశీలించి తక్షణమే రెండు లక్షల రూపాయలతో రహదారులకు గ్రావెల్ తోలించారు. మిగతా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ధర్నాలో పద్మ, శ్రీలత, రెహమాన్, దుర్గ, తులసమ్మ, వెంకటేష్, సర్తాజ్, వెంకటేశ్వర్లు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

స్వచ్ఛ అవార్డు అందుకున్న సర్పంచ్

ప్రజాశక్తి - చేబ్రోలు

అవార్డు అందుకుంటున్న సర్పంచ్

చేబ్రోలు స్వచ్ఛ అవార్డును సర్పంచ్ పి.వినితారాణి, పంచాయతీ కార్యదర్శి కె,శ్రీనివాసరావు సోమవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా స్వీకరించారు. చేబ్రోలు పంచాయతీ స్వచ్ఛ అవార్డుతో పాటు స్వచ్ఛ గ్రీన్ అంబాసిడరుగా నల్లపాటి రాఘవమ్మ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారని కార్యదర్శి కె.శ్రీనివాసరావు తెలిపారు. సందర్భంగా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ సేవకు గుర్తింపుగా అవార్డు వచ్చిందన్నారు.

అర్జీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ బాధ్యత ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు,

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రజల సమస్యలను కూటమిప్రభుత్వం తన బాధ్యతగా భావిస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం అన్నారు. సోమవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయం లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో జగన్ ఏనాడూ ప్రజల ముఖం చూసేందుకు ఇష్టపడలేదని, వారి సమస్యలు, కష్టాలు వినడం ఇష్టం లేకనే ఆయన పరదాలు, పోలీసుల చాటు నుంచే పాలన సాగించాడన్నారు. టిడ్కో ఇళ్లలో నివాసముం డని వారి కేటాయింపులు రద్దు చేసి, అర్హులకు ఇళ్లు కేటాయిస్తామని తెలిపారు. లబ్ధిదారులు వాటిని సద్వినియో గం చేసుకోవాలని, లేనిపక్షంలో ఆ ఇళ్లను అర్హు లైన ఇతరులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారని చెప్పారు. తమకు ఇళ్లు ఇప్పించాలని కోరుతూ వచ్చిన అర్జీలపై పైవిధం గా స్పందించారు. గ్రామాలు, పట్టణాల్లోని నిరుపేదలకు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం త్వరలోనే స్థలాలు కేటాయిస్తుం దన్నారు. దీపావళి నాటికి 3లక్షల గృహప్రవే శాలు జరగాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, ఇతర రోగాల వ్యాప్తి నిరోధానికి అధికార యంత్రాంగం శ్రద్ధతో పనిచేయా లని, పట్టణ, గ్రామ వీధుల్లో నిరంతరం బ్లీచింగ్, ఫాగింగ్ చేయించాలని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించాలన్నారు. డయేరియా, మలే రియా వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.

షోరూములో ఎమ్మెల్యే అరవిందబాబు, కూటమి నాయకులు

జిఎస్‌టి తగ్గుదలపై అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జి.ఎస్.టి 2.0 మార్పులతో ద్విచక్ర వాహనాల ధరల్లో గణనీయ తగ్గుదల వచ్చిన నేపథ్యంలో సోమవారం రావిపాడు రోడ్డులోని పలు ప్రముఖ వాహన షోరూముల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. జిఎస్టి తగ్గక ముందు మరియు తర్వాత నూతన ద్విచక్ర వాహనాల ధరలను పరిశీలించి, స్థానిక హీరో, హెూండా, బజాజ్, సుజుకీ వంటి బ్రాండ్‌ల షోరూముల్లో పౌరులకు జిఎస్టిపై అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ భారత ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ 2.0 మార్పులు సామాన్య ప్రజలకు పెద్ద ఊరటన్నారు. 350 సిసి కంటే తక్కువ సామర్థ్యం ఉన్న ద్విచక్ర వాహనాలపై జిఎస్టి రేటు 28శాతం నుండి 18 శాతానికి తగ్గిందన్నారు. వ్యవ సాయ పరికరాలైన స్ప్రేయర్లు, పవర్‌టిల్లర్లు, హ్యాండ్ పంపు లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు, కంపోస్టర్లు, బయో-పెస్టిసైడ్ లు, మైక్రోన్యూట్రియెంట్‌లు, ట్రాక్టర్లపై పన్ను రేట్లు తగ్గడంతో ఒక్కో రైతుకు రూ 10 వేలు నుండి రూ 1.50 లక్షల వరకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రాధాన్యతనిస్తుందన్నారు. కూటమి నాయకులు, షోరూం యజమానులు, ప్రజలు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర పురస్కారానికి పాఠశాలలు, మండలాలు ఎంపిక

సత్తెనపల్లిలో పురస్కారాన్ని అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

అవార్డు అందుకుంటున్న నందిగామ సర్పంచ్

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛత కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ మొదటిసారిగా ప్రకటించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు - 2025లో సత్తెనపల్లి మండలానికి మొత్తం నాలుగు అవార్డు లు దక్కినట్లు ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల పేరుతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛతా అవార్డులను ప్రకటిస్తోందని, దేశంలోనే మొదటి స్వచ్ఛతా అవార్డులను అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరిం చిందని చెప్పారు. పల్నాడు జిల్లా స్థాయిలో 16 విభాగాల్లో 51 మంది వ్యక్తులు, సంస్థలు అవార్డులు దక్కించుకోగా వాటిలో నాలుగు పురస్కారాలు సత్తెనపల్లి మండలానికి దక్కడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట భువన చంద్రటౌన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా, నర్సరావు పేట ఎంఎల్‌ఏ చదలవాడ అరవింద్ బాబు అందచేశారు. స్వచ్ఛ గ్రామ పంచాయతీల విభాగంలో భట్లూరు, గుడి పూడి, నందిగామ పురస్కారాలు గెలుచుకున్నట్లు ఎంపిడిఓ వెల్లడించారు. భట్లూరు సర్పంచ్ ఈదర రామారావు, గుడి పూడి సర్పంచ్ తొరటి తిరుపతయ్య, నందిగామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి, భట్లూరు, నందిగామ పంచాయతీ కార్యదర్శులు చెల్లంచెర్ల శ్రీనివాస్‌రావు, కుంభా వెంకటేశ్వర్లు, చిలువూరి కృష్ణ ప్రసాద్ ఈ పురస్కారాలు అందుకున్నారు. ఉత్తమ స్వచ్ఛత గ్రీన్ అంబాసిడర్ విభాగంలో నందిగామలో పనిచేస్తున్న హరిత రాయబారి గరికపాటి మరియమ్మ పురస్కారాన్ని గెలుచుకున్నట్లు ఎంపిడిఓ పేర్కొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే “స్వచ్ఛ ఆంధ్ర” పురస్కారానికి పాఠ శాలల విభాగంలో జిల్లా స్థాయిలో మండలంలోని 75 తాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపికైంది. సోమ వారం నరసరావుపేట టౌన్ హాల్లో స్థానిక శాసనసభ్యులు అరవింద్ బాబు, పల్నాడు కలెక్టర్ కృతికశుక్లా “స్వచ్ఛాంధ్ర పురస్కారాన్ని” పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డికి అందజేసారు. కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ జీ.కోటేశ్వరరావు, పల్నాడు డిఈఓ ఎల్.చంద్రకళ, జిల్లా ఉన్నతాధికారులు, కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, పెద కూరపాడు మండల ఎంఈఓలు వై.ప్రసాద్‌రావు, టి.సత్య నాంయణ పాల్గొన్నారు. పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డిని, ఉపాధ్యాయులను, ఇతర సిబ్బందిని పల్నాడు డిఈఓ ఎల్.చంద్ర కళ, సత్తెనపల్లి డివైఈఓ ఏసుబాబు, ఎస్‌ఎంసి చైర్మన్ జీవి.హనుమంతరావుఅభినందించారు.

వడ్డే ఓబన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సత్తెనపల్లిలో నివాళి అర్పిస్తూ...

వడ్డే ఓబన్న 139వ వర్ధంతి

ప్రజాశక్తి - మాచర్ల

పోరాటయోధుడు వడ్డే ఓబన్న అని, ఆయన జీవితాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, రాష్ట్ర వడ్డెర కార్పొ రేషన్ డైరెక్టర్, కోమెరదుర్గారావు అన్నారు. సోమవారం ఓబన్న వర్ధంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయ సెంటర్లో ఉన్న ఓబన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. దుర్గారావు మాట్లాడుతూ 1807 జనవరి 11న కర్నూల్‌లో ఓబన్న జన్మించారని, ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. 10 వేల మందితో సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బ్రిటిష్ సైన్యంతో పోరాడిన మహెూన్నత వ్యక్తి అని అభివర్ణించారు. కొమెర అనంతరాములు మాచర్ల పట్టణ బిజెపీ అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్, మంజుల వెంకటేశ్వర్లు,కొమెర శ్రీను, కొమెర శివ, ఉప్పుతోళ్ళ దుర్గారావు బత్తుల కుమార్, ఉప్పుతోళ్ళ అంజి, బత్తుల నీలంరాజు, దేరం గుల దాసరయ్య వేముల బాలస్వామి, ఓర్సు నీలంరాజు బత్తుల దుర్గారావు, తమ్మిశెట్టి ఏడుకొండలు, చల్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న 139వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సత్తెనపల్లి వైసిపి కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి, రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాసరావు, వడ్డెర సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కందుల నాగేశ్వరరావు, పట్టణ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు వరప్రసాదరావు వడ్డెర సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు వేముల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పసుపు సైనికుడు రావిళ్ల లక్ష్మీనారాయణ

3వ వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కోటేశ్వరరావు

టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది రావిళ్ళ లక్ష్మీనారాయణ లేని లోటు టిడిపికి తీరనిదని వక్తలు పేర్కొన్నారు. 3వ వర్ధంతి సందర్భంగా సోమవారం నరస రావుపేట పట్టణం రామిరెడ్డిపేటలో ఆయన అభిమానులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్ ఇంచార్జ్ రావిళ్ళ పెద్దనాగేశ్వరరావు, వార్డు టిడిపి నాయకుల ఆధ్వ ర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధా లయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొని రావిళ్ల లక్ష్మీనారా యణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ కోడెల శివప్రసాదరావుకు ప్రధాన అనుచరునిగా టిడిపిలో కీలకంగా వ్యవహరిస్తూ ప్రతి ఒక్కరితో ఆప్యా యంగా మెలిగే వ్యక్తి రావిళ్ళ అని కొనియాడారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ టిడిపిలో ఎంత కీలకంగా వ్యవహరించినప్పటికీ స్వలాభం కోసం కాకుండా నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేసిన పసుపు సైనికుడు రావిళ్ళ అని కొనియాడారు. న్యాయవాదిగా టిడిపి వర్గీయులకు, పీడిత వర్గ ప్రజల పక్షాన నిలిచి బాధితులకు న్యాయసేవలు, సలహాలు సూచ న లు చేశారన్నారు. రావిళ్ల లక్ష్మీనారాయణ స్ఫూర్తితో ఆయన అభిమానులు టిడిపి బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారం భించారు.వార్డు టిడిపి నాయకులు బెల్లం తిరుమల కష్ణ, నల్లపాటి చిన్నబ్బాయి, షేక్ జానీ, దారపనేని చెన్నారావు, దొడ్ల పరమేశ్వరరావు, అడుసుమల్లి సుధాకర్ పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రెండు ఆర్టీసీ బస్సుల మధ్య ద్విచక్ర వాహనం ఇరుక్కు పోయి బైక్ మీద ప్రయాణిస్తున్న వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా సెంటర్లో ద్విచక్ర వాహనం ఒక బస్సును క్రాస్ చేసే సమయంలో మరొక బస్సు రావడంతో రెండు బస్సులు మధ్య ద్విచక్ర వాహనం ఇరుక్కుపోయి బైకు డ్యామేజ్ అబైక్ మీద ప్రయాణిస్తున్న వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో బాధిత తరుపు వాళ్ళు బస్సులను నిలిపివేసి ఆందోళన చేశారు. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్ప డింది. పట్టణ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆర్టీసీ బస్సులు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతురుకు గాయాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రెండు ద్విచక్ర వాహనాలు ఎదురుగా ఢీకొనడంతో తండ్రి కూతురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘ టన సత్తెనపల్లి మండలం కంటిపూడి సమీపంలో సోమ వారం రాత్రి జరిగింది. ప్రమాదంలో సత్తెనపల్లి పట్టణానికి చెందిన కే. స్వామి, ఆయన కుమార్తె ప్రశాంతి తీవ్రంగా గాయ పడ్డారు. స్వామి సత్తెనపల్లి నుండి ద్విచక్ర వాహనంపై కుమార్తెను గుంటూరు కళాశాలలో వదిలేందుకు వెళుతున్నా డు. గుంటూరు నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం ముందు వెళుతున్న ఆటోను క్రాస్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. క్షతగాత్రులను సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కుండపోత వర్షం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో కుండపోత వర్షం కురిసింది. ఆకాశం ఒకసారిగా మేఘావతమై సోమవారం రాత్రి కుండపోత వర్షం కురిసింది. డ్రైనేజీ కాలువలు పొంగిపొర్లి ప్రవహించటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. నాగన్నకుంట ప్రాంతంలో డ్రైనేజీ కాలువపొంగి ఇళ్ళ ముందుకు మురుగు నీరు చేరింది. దీంతో శివారి కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లోలెవెల్ ప్రాంతా ల్లో వర్షపు నీరు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

నూతన ట్రాన్స్‌ఫారం ప్రారంభం

ప్రజాశక్తి - బెల్లంకొండ

బెల్లంకొండ మండల కేంద్రంలో స్థానిక శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫారాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం ప్రారంభించారు. మండల కేంద్రమైన బెల్లంకొండ గ్రామం లో ఎన్నో రోజులుగా లోఓల్టేజీతో ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యను భాష్యం ప్రవీణ్ కొద్ది రోజులలోనే నూతన టెక్నాలజీతో కూడిన ట్రాన్స్‌ఫారాన్ని ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు పిఎస్‌కె మస్తాన్ షరీఫ్, గ్రామ సర్పంచ్ సముద్రం, సయ్యద్ జానీ, పిఎస్‌కె రసూల్, నిడమానూరు పిచ్చయ్య పాల్గొన్నారు.

గిరిజన శాఖ మంత్రి రాజీనామా చేయాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గిరిజన గురుకల పాఠశాలల సమస్యలు పరిష్క రించడంతో గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యా రాణి విఫలమయ్యారని తెలిపారు. తక్షణమే మంత్రి రాజీనామా చేయాలని గిరిజన సమాఖ్య నుండి డిమాండ్ చేస్తోందని ఏపీ గిరిజన సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శీనునాయక్ అన్నారు. సోమవారం మండల తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్‌కు వినతిపత్రం పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా కురు పాంలో ఉన్న గిరిజన ఏకలవ్య బాలికల పాఠశాలలో ఆహా రం తిని మృతి చెందిన వారి కుటుంబాలకు కూటమి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలన్నారు. పట్టణ శివారులోని పురుషోత్తం పట్నం గిరిజన గురుకుల పాఠశాల నిర్మాణం కోసం మండ లంలోని కమ్మవారిపాలెం వద్ద సుమారుగా య. 2.50 సెంట్లు కేటాయించి అందుకు సంబంధించి రూ. 4 కోట్లు ప్రణాళికలు రూపొందించి నేటికి ఇంతవరకు నిర్మాణం జరుగలేదన్నారు. కార్యక్ర మంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) బి.రాంబాబు నాయక్, గిరిజన నాయకులు పాలపర్తి శ్రీనివాసరావుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

పిజిఆర్ఎస్‌లో అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి - తెనాలి

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఏడు అర్జీలు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 4, పంచాయతీరాజ్, విద్యాశాఖ, పురపాలక సంఘానికి సంబంధించి ఒక్కొక్క అర్జీ దాఖలైనట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ జె.రామ అప్పలనాయుడు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సంబంధిత విభాగాలకు పంపనున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, మెప్మా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ ఎంపిపి సుశీల మృతి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

సుశీల(ఫైల్)

గుండెపోటులో మాజీ ఎంపిపి కార్యంశెట్టి సుశీల (67) మృతిచెందిన సంఘటన మండలంలోని గొల్లపాలెం గ్రామంలో సోమవారం జరిగింది. సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచి దాసరి మిల్కియార్, స్వర్ణ చిన్నప్ప తదితర వైసిపి నాయకులు, టిడిపి నాయకులు సమాచారం ఆమె మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. సుశీల 2014-2017 వరకు తెలుగుదేశం పార్టీ తరపున ఎంపీపీగా మండల ప్రజలకు ఎనలేని సేవలు అందించి మంచి పేరు సంపాదించుకున్నారని, ఆమె సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుశీలకు భర్త, కారంశెట్టి యోహాను, ఐదుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

జీఎస్టీ గురించి ప్రతిఒక్కరికీ తెలియజేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తగ్గించిన జిఎస్‌టిని నిర్వాహకులు ప్రతి వినియోగదారునికి తెలియజేయాల్సిన అవసరం ఉందని నగర పాలక సంస్థ కమిషనర్ అలీం బాషా వెల్లడించారు. జీఎస్టీ తగ్గింపుతో సంవత్సరానికి 8400 లాభం చేకూరుతుందని, ఈ ఫలాలను వినియోగదారులు వినియోగించుకోవాలని సూచించారు. మంగళగిరి నగరపాలక సంస్థ సమావేశపు కార్యాలయంలో సోమవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పట్టణంలోని క్షౌరశాలలు, బ్యూటీ పార్లర్, స్పా, యోగా, జిమ్ నిర్వాహకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో కమిషనర్ అలీం బాషా నిర్వాహకులు అడిగిన సందేహాలకు వివరణ ఇచ్చారు. అనంతరం వారు విలేకరులతో సమాట్లాడుతూ 18శాతం ఉన్న జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించి వినియోగదారులు పొదుపు చేసుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని చెప్పారు. తగ్గించిన జీఎస్టీని ప్రతి వినియోగదారునికి నిర్వాహకులు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎంసి అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ పద్మనాభం, రాష్ట్ర నాయీబ్రాహ్మణ సేవా సంఘం డైరెక్టర్ మున్నంగి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలం కోసం కదులుతున్న పేదలు

ప్రజాశక్తి- తాడేపల్లి

సంవత్సరాల తరబడి నిరీక్షిస్తున్నా పాలకుల మాటలు నీటి మూటలుగా మారాయని, ఇందుకు భిన్నంగా సిపిఎం ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం చేస్తున్న ఆందోళనకు తాము తరలివస్తామని పేదలు చెప్తున్నారు. అర్హులైన వారందరికీ 2 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని కోరుతూ సోమవారం డోలాస్‌నగర్, ప్రభు నగర్ ప్రాంతాల్లో సిపిఎం కార్యకర్తలు అర్జీలు రాయించి పేదలకు అందజేశారు. ఈనెల 17వ తేదీన మంగళగిరి ఎంటిఎంసి కార్యాలయం ముందు జరిగే ధర్నాకు తరలివస్తామని పేదలు తెలిపినట్లు సిపిఎం నాయకులు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు దుర్గారావు, వి.శాస్త్రి, పాల్గొన్నారు.

అర్జీలు చూపుతున్న స్థానికులు

ఒకే కాన్పులో రెండు లేగదూడల జననం

ఒంగోలు జాతి ఆవుకు ఒకే కాన్పులు జన్మించిన దూడలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఒకే కాన్పులో రెండు దూడలు జన్మించిన ఘటన ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి అరవింద హైస్కూల్ గోశాలలో చోటుచేసుకుంది. హై స్కూల్ గోశాలలో ఉన్న ఒంగోలు జాతి ఆవుకు ఆదివారం ఒకే కాన్పులో రెండు దూడలు జన్మించాయి. విషయం తెలుసుకున్న పశుసంవర్ధక శాఖ అధికారులు స్కూల్‌కు వచ్చి పరిశీలించారు. ఇలాంటి ఘటనలు అరుదుగా జరుగుతాయని తెలిపారు. ప్రస్తుతం రెండు దూడలు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్య అధికారులు తెలిపారు. ఈ అరుదైన దూడలను చూసేందుకు కుంచనపల్లి గ్రామస్తులు రైతు నివాసానికి చేరుకొని పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా గోశాల సంరక్షకుడు శంకర రెడ్డి మాట్లాడుతూ ఈ ఒంగోలు జాతి ఆవు ఇక్కడే పుట్టి పెరిగిందని, గత 20 సంవత్సరాల నుంచి గోశాల నడుపుతున్నట్లు తెలిపారు. ఇలాంటి అరుదైన ఘటన జరగటం ఆవు కు రెండు దూడలు పుట్టడం తమకు ఎంతో సంతోషంగా ఉందని గో సమరక్షకుడు శంకరరెడ్డి తెలిపారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

కూటమి ప్రభుత్వం వడ్డెరలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు అమలు చేయడంతో పాటు, వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని యువ చైతన్య రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తురక రామారావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న వర్ధంతి (179) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఏపీలో సుమారు 40లక్షల జనాభా కలిగిన వడ్డెర, వడ్డే, పిలువబడి సంచార జీవనం కొన సాగిస్తూ దేశ వ్యాప్తంగా వివిధ క్యాటగిరులలో, కర్ణాటకలో ఎస్సీ, తమిళనాడులో ఎస్సీ, కేరళలో ఓబీసీ ఎస్టీ లుగా, ఆంధ్రప్రదేశ్ తెలంగాణాలో మాత్రం బీసీ.ఏ లుగా కొనసాగుతున్నామని చెప్పారు. వడ్డెర యువ చైతన్యం రాష్ట్ర అధ్యక్షుడు కుంచాల కృష్ణ కిషోర్ మాట్లాడుతూ భవిష్యత్‌లో రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా నిరంతరం శాంతియుత ఉద్యమాలు కొనసాగిస్తూ మనీ చెప్పారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు పల్లపు శ్రీను, పల్నాడు జిల్లా అధ్యక్షులు మల్లె శ్రీనివాస్, వేముల వెంకటేష్, మీనిగ ఆంజనేయులు, వేముల పూర్ణ లక్ష్మణరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

ఎం-ఫార్మసీ 2వ సెమిస్టర్ ఫలితాల విడుదల

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

స్థానిక నిర్మల ఫార్మసీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో ఎం.ఫార్మసీ 2వ సెమిస్టర్ (2024-25) తుది పరీక్షల ఫలితాలను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవ్. సిస్టర్ జి. నిర్మల జ్యోతి కళాశాల ప్రాంగణంలో సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రెవరెండ్ సిస్టర్ జి నిర్మల జ్యోతి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, అధ్యాపకులను, పరీక్షా విభాగం చేసిన కృషిని ప్రశంసించారు. స్వయంప్రతిపత్తి కళాశాలగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఫలితాలను కళాశాల స్వయంప్రతిపత్తి పరీక్షల వెబ్‌సైట్‌లో చూడవచ్చు తెలిపారు. కళాశాల నిర్వాహకులు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాములరెడ్డి, డాక్టర్ నరేష్ బాబు రేఖా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ షేక్ సుభాని, అసిస్టెంట్ కంట్రోలర్ డాక్టర్ లక్ష్మయ్య, పీజీ కోఆర్డినేటర్ డాక్టర్ జి.స్వప్న, హెచ్ఓడి - ఫార్మాస్యూటికల్ అనాలిసిస్ డాక్టర్ యు.స్పందన, డీన్ అకడమిక్స్ డాక్టర్ షేక్. ఫైజాన్ అలీ, హెచ్ఓడి, ఫార్మకాలజీ, ఫార్మసీ ప్రాక్టీస్, డాక్టర్ నాగరాజు, హెచ్ఓడి - ఫార్మాస్యూటికల్ రెగ్యులేటరీ అఫైర్స్ హాజరయ్యారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - తెనాలి

రూరల్ గ్రామం కొలవరంలో క్షయ వ్యాధికి గతంలో చికిత్స పొందిన వారికి (ఓల్డ్ టీబీ పేషెంట్స్) సోమవారం క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఎయిమ్స్ వైద్యశాల నుంచి వచ్చిన జూనియర్ రెసిడెంట్ డాక్టర్ విగ్నేష్ ఊపిరితిత్తులకు సంబంధించి పరీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ విగ్నేష్ మాట్లాడుతూ గతంలో క్షయ వ్యాధికి మందులు వాడిన వారికి రోగనిరోధక శక్తి లోపించటం వలన మరల క్షయ వ్యాధి వచ్చే అవకాశం ఉందని, వారికి మరల స్క్రీనింగ్ నిర్వహిస్తామని తెలిపారు. టి బి యూనిట్ సూపర్‌వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ మాట్లాడుతూ సెంట్రల్ టీబి డివిజన్ మార్గదర్శకాల మేరకు క్షయ వ్యాధికి చికిత్స పూర్తి చేసిన తర్వాత ప్రతి ఆరు నెలలకు క్షయ వ్యాధిగ్రస్తులకు రెండు సంవత్సరాల పాటు స్క్రీనింగ్ చేయాలని, అందులో భాగంగా గత మూడు రోజుల నుండి పట్టణ, పరిసర ప్రాంతంలో పాత క్షయ వ్యాధిగ్రస్తులకు స్క్రీనింగ్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌వి రూస్సీ లక్ష్మీ, ఎఎన్ఎం జె.శివకుమారి, ఆశా కార్యకర్తలు బి.స్వాతి, జి.రత్నజ్యోతి, కె.రమాదేవి, పాత క్షయ వ్యాధిగ్రస్తులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

13వ వార్డులో జరుగుతున్న పనులు పరిశీలిస్తున్న చైర్‌పర్సన్

ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పరిశీలన

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను మునిసిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక సోమవారం పరిశీలించారు. పురపాలక సంఘం పరిధిలోని 13వ వార్డులో ఆమె పర్యటించారు. వార్డులో నిర్వహించిన కాలువల పూడిక తీత, ఇంటింటి చెత్త సేకరణ, తదితర పనులను పరిశీలించిన ఆమె సిబ్బందికి పలు సూచనలు చేశారు. వార్డులో ప్రజలు ఆమె దృష్టికి తెచ్చిన పారిశుధ్య సమస్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, మెప్మా ఏసుబాబు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సాంబశివరావు, కౌన్సిలర్ కుర్ర సుజాత, ఇన్‌చార్జి ఎఇ జానీబాషా, కళ్యాణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ మద్యపానంపై స్పెషల్ డ్రైవ్ : సిఐ

ప్రజాశక్తి - ఫిరంగిపురం

గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా బహిరంగ మద్యపానంపై స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఫిరంగిపురం సిఐ కె.శివరామకృష్ణ సోమవారం హెచ్చరికలు జారీచేశారు. బహిరంగ మద్యపానం సేవించడం వలన ప్రజల స్వేచ్ఛకు భంగం కలుగుతుందని, మద్యం మత్తులో హత్యలు గొడవలు వంటి ఘటనలు జరుగుతున్న నేపథ్యంలో ఈ హెచ్చరికలు జారీ చేసినట్లు సిఐ తెలిపారు. మహిళలు సామాన్య ప్రజలు స్వేచ్ఛగా తిరిగేలా భరోసా ఇస్తామన్నారు. శాంతి భద్రతలు ప్రజల భద్రత దృష్ట్యా ఎవరైనా బహిరంగంగా మద్యం తాగితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

ఎన్నికల షెడ్యూల్ కాపీని ప్రదర్శిస్తున్న అసోసియేషన్ నాయకులు

24న ఎపి ఎన్‌జిజివోస్ అమరావతి తాలూకా యూనిట్ ఎన్నికలు

ప్రజాశక్తి - తాడికొండ

ఎపి ఎన్జీజీవోస్ అసోసియేషన్ అమరావతి తాలూకా యూనిట్‌కు ఈ నెల 24న ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు స్థానిక రూరల్ హెల్త్ సెంటర్ ఆవరణలో నిర్వహిస్తారు. 6న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. ఎన్నికల అధికారిగా బి.కృష్ణ కిషోర్, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా కె.శేషగిరి రాజు, పరిశీలకులుగా కె.విజయబాబును జిల్లా కార్యవర్గం నియమించింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఫిరంగిపురం, మేడికొండూరు, తాడికొండ, తుళ్లూరు నాలుగు మండలాలకు కలిపి అమరావతి తాలూకా యూనిట్‌లకు 14న సాయంత్రం ఐదు గంటల వరకు ఓటర్ల నమోదు కార్యక్రమం, 17న మధ్యాహ్నం గంటలకు నామినేషన్ కార్యక్రమం, 24న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు ఎన్నికలు స్థానిక రూరల్ హెల్త్ సెంటర్ ఆవరణలో నిర్వహిస్తారని తెలియజేశారు. ఎన్నికల అధికారి తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ కాపీని అమరావతి తాలూకా యూనిట్ అధ్యక్షులు ఆర్.నాగేశ్వరావు, కార్యదర్శి అబ్దుల్ కరీం, సత్తెనపల్లి అధ్యక్షులు పి.మణి రావు, రూరల్ హెల్త్ సెంటర్, తాడికొండ నోటీస్ బోర్డు లో ఉంచారు.

జిఎంసికి రాష్ట్రస్థాయి స్వచ్ఛఆంధ్ర అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

స్పెషల్ కేటగిరీలో గుంటూరు నగరపాలక సంస్థ రాష్ట్ర స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకోవటం గర్వకారణంగా ఉందని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. ఈ అవార్డును ప్రజారోగ్య కార్మికులకు అంకితం ఇస్తున్నామని చెప్పారు. సోమవారం విజయ వాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మేయర్, కమిషనర్లు అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ దేశం, రాష్ట్రం ఎక్కడైనా స్వచ్ఛ అవార్డులలో గుంటూరు నిలిచేలా తీర్చిదిద్దామని చెప్పారు. ప్రధానంగా ప్రజారోగ్య విభాగం పటిష్టకు అదనపు కార్మికులు, వాహనాలు అందుబాటులో ఉంచడం, డ్రైన్లపై ఆక్రమణల తొలగింపు, స్థానిక ప్రజా ప్రతినిధులైన కార్పొరేటర్లను భాగస్వాములను చేయడం వంటి అనేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు.


ముఖ్యమంత్రి నుండి అవార్డు అందుకుంటున్న మేయర్, కమిషనర్

మాట్లాడుతున్న పాశం రామారావు

→ గుంటూరు ఛానల్ భూ సేకరణకు ←

రూ.120 కోట్లు కేటాయించాలి : సిపిఎం

ప్రజాశక్తి - పెదనందిపాడు

గుంటూరు చానల్ ను పర్చూరు వరకు పొడిగించేందుకు భూసేకరణ కోసం ఒకేసారి రూ.120 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పెదనందిపాడు తెళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో మండల కమిటీ సమావేశం నాయకులు జంపని రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో పాశం రామారావు మట్లాడారు. గుంటూరు చానల్ పొడిగింపునకు భూసేకరణ కోసం గ్రామ సభలు జరుగుతున్నాయని, రిజిస్ట్రేషన్ రేటు కంటే 4 రెట్లు ఎక్కువ ఇవ్వాలని , ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం, పెన్షన్ తప్పక ఇవ్వాలని 2013 భూసేకరణ చట్టం నిర్దేశిస్తున్నదని , ఆ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. నల్లమడ ఆధునీకరణకు నిధులు కేటాయించి కాల్వను వెడల్పు చేయడం , కట్టలు తెగకుండా పటిష్టకరించడం చేయాలని కోరారు. మండలంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, రైతు సేవా కేంద్రాలలో ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని, కౌలు రైతులకు భూయజమాని సంతకంతో పనిలేకుండా గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకులో పంట రుణాలు మంజూరు చేయాలని , అన్నదాత సుఖీభవ కౌలు రైతులకు కూడా వర్తింప చేయాలని కోరారు. సి.పి.ఎం. మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాలలో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, వర్షం వస్తే నీరు రోడ్లమీదనే పారుతున్నదని, డ్రైనేజ్ వ్యవస్థని మెరుగు పరచాలని కోరారు. దళితుల స్మశాన వాటికలు ఆక్రమణకు గురి కాకుండా చుట్టూ ప్రహరీగోడ నిర్మించాలని, అదనంగా స్మశాన స్థలం కేటాయించాలని కోరారు. మండలంలో తాగునీరు సక్రమంగా లేక మినరల్ వాటర్ కొనుగోలు చేయవలసి వస్తుందని మంచినీటి వ్యవస్థను మెరుగు పరచాలని కోరారు. సమావేశంలో సి.పి.ఎం. నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, ఫణిదపు భువనేశ్వరి, జ్యోతి కుమారి, అన్నలదాసు ఆశీర్వాదం పాల్గొన్నారు.

ఆర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు : జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-గుంటూరు

గ్రీవెన్స్‌లో అందిన అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. ప్రతి అర్జీని పరిశీలించి, స్పష్టమైన పరిష్కారం చూపాలని అన్నారు. అనేక వ్యయప్రయాసలకు గురై ప్రజలు అర్జీలు ఇవ్వటానికి గ్రీవెన్స్‌కు వస్తారని, వారికి మంచి పరిష్కారం చూపినప్పుడే సంతృప్తి కలుగుతుందని చెప్పారు. క్షేత్ర స్థాయిలోకి వెళ్లి వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. అనంతరం ప్రజల నుండి 220 అర్జీలు స్వీకరించి, ఆయా శాఖలకు అందించి, సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, పి.జి.ఆర్.ఎస్ నోడల్ అధికారి గంగారాజు, డిప్యూటీ కలెక్టర్ విజయ లక్ష్మి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

22ఎ జాబితా నుండి తొలగించాలి

ప్రైవేటు వ్యక్తులకు చెందిన స్థలాలను 22ఎ జాబితాలో ఉంచటంతో ఇబ్బంది పడు తున్నామని, ఆ జాబితా నుండి తమ భూముల్ని తొలగించాలని కోరుతూ బాధితులు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. అడవి తక్కెళ్లపాడు వద్ద 595/4బి నుండి 618/1, 2 మధ్య వివిధ సర్వే నంబర్లలో సుమారు 780 మంది 1983 నుండి స్థలాలు కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని తెలిపారు. ఆయా భూములను 2017లో 22 ఎ జాబితాలో చేర్చారని, దీంతో తమ స్థలాలకు సంబంధించి క్రయ విక్రయాలు పూర్తిగా నిలిచి ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. ప్రభుత్వమే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా రిజిస్ట్రేషన్ చేసిన భూములను నిషేధిత భూముల జాబితాలో చేర్చటం తగదన్నారు. కోర్టు నోటీసులకు కూడా ఇక్కడి అధికారులు స్పందించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్జీ ఇచ్చిన వారిలో జి.నాగరాజు, సత్యనారాయణ, సుబ్బారావు, తదితరులున్నారు.

బతికుండగానే చనిపోయినట్లు చూపించారు...

బ్రతికుండగానే చని పోయినట్లు చూపించి, రేషన్ నిలుపుదల చేశారని, తనకు న్యాయం చేయాలని గుంటూరు, రాజీవ్‌గృహకల్ప, రాయపాటి శ్రీనివాస్ కాలనీకి చెందిన మేకల లక్ష్మీ శైలజ వాపోయారు. భర్త లేడని, ఇద్దరు పిల్లలతో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నానని, రేషన్ బియ్యమే ముఖ్యమైన ఆధారం అని చెప్పారు. మొదటి నుండి రేషన్ ఇస్తున్నారని, కానీ సెప్టెంబర్, అక్టోబర్ నెల రేషన్ ఇవ్వలేదన్నారు. విషయం ఏమిటని కనుక్కుంటే తాను చనిపోయినట్లు చూపించారని, కార్డులో తన ఇద్దరు పిల్లల పేర్లే ఉన్నాయన్నారు. అందుకే రేషన్ ఇవ్వట్లేదని అధికారులు తెలిపారన్నారు. బ్రతికుండగానే తనను చంపేశారన్నారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు, ఇతర నాయకులు

18 నుండి చెకుముకి సైన్స్ సంబరాలు

శాసన మండలి మాజీ సభ్యులు కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 18 నుండి వివిధ దశల్లో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలను సద్వినియోగం చేసుకోవాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు కోరారు. సోమవారం చెకుముకి పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయటానికి జెవివి గత 35 సంత్సరాలుగా ఈ సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అక్టోబర్ 18న పాఠశాల స్థాయిలో, నవంబర్ 1న మండల స్థాయిలో, నవంబర్ 23న జిల్లా స్థాయిలో, డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో రాష్ట్ర స్థాయి పోటీలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చెకుముకి సైన్స్ సంబరాల నిర్వహణకు విద్యాశాఖ అనుమతి ఇచ్చిందని, కావున అన్ని పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సురేష్ తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో ఎం.ఉదయభాస్కర్, టి.జాన్‌బాబు, జి.వెంకటరావు, బి.ప్రసాద్, టి.ఆర్.రమేష్, టి.ఆర్.చాందిని, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ రామకృష్ణ

హిందూ ఫార్మసీలో దివీస్ లాబొరేటరీస్ ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డు లోని హిందూ ఫార్మసీ కాలేజీలో సోమవారం దివిస్ లాబొరే టరీస్ కంపెనీ నిర్వహి ంచిన ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ క్యాంపస్ ఇంట ర్వ్యూలకు వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం గారు తెలియచేశారు. దివిస్ హెచ్ఆర్‌డి ప్రతినిధి కె.రామకృష్ణ పర్యవేక్షణలో విద్యార్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహి ంచారు. ఈ ఇంటర్వ్యూలో ఎంపిక చేసిన వారందరికి దివిస్ లాబొరేటరీస్ మేనేజ్‌మెంట్ వారు నెలరోజులలో జాబ్ ఆఫర్ పంపనున్నట్లు రామకృష్ణ తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ఎ. ప్రత్యూష, ప్లేస్‌మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మశ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎమ్మెస్సీ ఫుడ్ సైన్స్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయం లోని ఎమ్మెస్సీ ఫుడ్ సైన్స్, న్యూట్రిషన్ డైటాటిక్స్ కోర్స్ రెండవ సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ రావు సోమవారం విడుదల చేశారు. ఈ కోర్సులో 73 మంది పరీక్షలు రాయగా 64 మంది ఉత్తీర్ణత సాధించారని ఆయన పేర్కొ న్నారు. రీవాల్యుయేషన్ కు విద్యార్థులు ఈనెల 15వ తేదీలోగా ఒక్కో పేపర్ కు రూ.1860 చెల్లించాలన్నారు.

అర్జీల పరిష్కారంపై శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్‌లో ప్రజలు అందించే అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. జిఎంసి కార్యాలయంలో గ్రీవెన్స్ ద్వారా అర్జీలు స్వీకరించారు. ప్రజలు ఇచ్చే అర్జీలు సమగ్రంగా పరిశీలించి, పరిష్కరించాలన్నారు. గ్రీవెన్స్‌కు క్షేత్రస్థాయి అధికారులు కూడా హాజరైతే అర్జీల పరిష్కారం సులభం అవుతుందన్నారు. అనంతరం ప్రజల నుండి 28 అర్జీలు స్వీకరించి ఆయా విభాగాల అధికారులకు అందజేశారు.కమిషనర్ తొలుత క్యాంప్ కార్యాలయం నుండి డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం ద్వారా ఫోన్‌లో 22 ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉమాశంకర్‌రెడ్డి

కళ్లం కాలేజీలో ప్రోగ్రామింగ్, డేటా ఎనాలసిస్‌పై వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు : కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ విద్యను అభ్యసించే విద్యార్థులు వర్క్‌షాప్స్ ద్వారా కొత్త విషయాలు నేరుగా తెలుసుకునే అవకాశాలు ఏర్పడతాయని, తద్వారా వారు మరింతగా రాణించే అవకాశాలు మెరుగవుతాయని కళ్లం హరినాధ్‌రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డైరెక్టర్ డాక్టర్ ఉమా శంకర్‌రెడ్డి అన్నారు. చౌడవరం కళ్లం హరినాథ్‌రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో ఎక్సెల్ ఆర్ ఎడ్యుటెక్ సంస్థ సహకారంతో 'ఎక్స్‌ప్లోరేటరీ డేటా ఎనాలసిస్ విత్ పైథాన్' అంశంపై 9 రోజుల వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో సిఎస్‌సి విభాగాధిపతి రాజీవ్ జట్నన్ మాట్లాడుతూ పైథాన్ ప్రోగ్రామింగ్ భాషపై పూర్తి ఆధిపత్యం చెలాయించడంతోపాటు డేటాసైన్స్ రంగంలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలను తీర్చగల స్థాయికి ఈ శిక్షణ దోహద పడుతుందని వివరించారు. కార్యక్రమంలో ఎక్సెల్ ఆర్ ఎడ్యుటెక్ ప్రతినిధి లక్ష్మణ్, అధ్యాపకులు డాక్టర్ ఎ.శ్రీనివాసరావు, చుక్క సామ్సన్, కె. నాగేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.